



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణం


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 23, మార్చి 2023 16 పేజీలు




సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలుకు

ఏప్రిల్ 1 నుండి అమలుకు జీవో జారీ

రెండు దశాబ్దాలుగా ఎదురుచూపులు

ఇచ్చిన హామీ నిలుపుకున్న ప్రభుత్వం

# జీవో జారీ

## ఎట్టకేలకు కొత్త పే స్కేల్





2 లో..

నడిగూడెం, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసీఆర్ 2022, మార్చి 15న అసెంబ్లీలో సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎట్టకేలకు ఇచ్చిన హామీ నిలుపుకున్నారు. సెర్ప్ ఉద్యోగులకు కొత్త పే స్కేల్ అమలుకు జీవో నెంబర్ 11ను మార్చి 18న ప్రభుత్వం జారీ చేసింది. సెర్ప్ ఉద్యోగులకు సవరించిన వేతనాలతో కూడిన కొత్త పే స్కేల్ వర్తింపజేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ ఉన్నత శాఖ అధికారులు జీవో జారీ చేయడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ జీవోతో రాష్ట్ర వ్యాప్తంగా 3972 మంది ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి కొత్త పే స్కేల్ వర్తించనున్నట్లు జీవోలో పేర్కొన్నారు.



## చౌకగా ఆర్టీసీ కార్గో..

# సేవలు

సమయానికి గమ్యస్థానాలకు

ప్రయివేటుకు దీటుగా కార్గో సేవలు

మండల కేంద్రాలకు విస్తరణ

ఆర్‌టిసి ఆదాయంలో గణనీయమైన వృద్ధి

ప్రభాతవార్త-నల్లగొండ : ఆర్‌టిసి అంటే ప్రజల్లో ఓ నమ్మకం. ప్రయాణం సురక్షితంగా..సుఖవంతంగా సాగుతుందన్న భరోసా. ఇప్పుడు కార్గోసేవల్లోనూ ఆ సంస్థ అధికారులు అదే మంత్రాన్ని పఠిస్తున్నారు. సరుకులను సురక్షితంగా సమయానికి గమ్యస్థానాలను చేర్చుతు న్నారు. చౌకగా రవాణా సేవలందిస్తున్నారు. ప్రైవేటు సంస్థలతో పోల్చితే ఆర్‌టిసిలో సురక్షితంగా సేవలందుతుండటంతో వినియోగదారులు కార్గోపై ఆసక్తి చూపుతున్నారు. ఆర్‌టిసికి అండగా నిలుస్తున్నారు. అందుకే టిఎస్ ఆర్‌టిసి కార్గో సేవలకు ఆదరణ పెరుగుతోంది.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సుస్థిర ఆదాయాన్ని ఆర్జించి పెడుతోంది. ఆదాయ మార్గంలో ఆర్‌టిసికి కార్గో అండగా నిలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో కేంద్రాలను చాలా చోట్ల విస్తరించారు. వినియోగదారులు తమ పార్శిళ్లను పంపించడానికి జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు. ప్రతి మండల కేంద్రంలో కార్గో కౌంటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి మెరుగైన సేవలు

2 లో..




## ఘనంగా శోభకృత్ నామ

# ఉగాది వేడుకలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు


11లో...

బీబీ నగర్‌లో సినీ నటి

## అనుశ్రీ సందడి

# జీవో జారీ

(మొదటి పేజీ తరువాయి..)

రెండు దశాబ్దాలుగా ఉన్నతమైన, విలువైన సేవలు అందిస్తున్నారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచకపోవడంతో నానా అవస్థలు పడ్డారు. కుటుంబాల పోషణ భారంగా పరిణమించింది. చెల్లించే వేతనాలు ఏ మూలకు వేతనాలు పెంచాలని ఆందోళనలు సైతం చేపట్టారు. నిరంతరం గ్రామీణ ప్రాంతాల్లో సేవలను అందిస్తున్నారు. మంచి జరగకపోతుందా అనే ఆశ, ఆత్మవిశ్వాసంతో రెండు దశాబ్దాలుగా విధులను నిర్వహిస్తున్నారు. వేతనాలు పెంచాలన, పే స్కేల్ ఇవ్వాలని ఆందోళనలు కూడా చేపట్టారు. ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ 2022, మార్చి 15న అసెంబ్లీలో సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎట్టకేలకు ఇచ్చిన హామీ నిలుపుకున్నారు. సెర్ప్ ఉద్యోగులకు కొత్త పే స్కేల్ అమలుకు జీవో నెంబర్ 11ను మార్చి 18న ప్రభుత్వం జారీ చేసింది. సెర్ప్ ఉద్యోగులకు సవరించిన వేతనాలతో కూడిన కొత్త పే స్కేల్ వర్తింపజేస్తూ రాష్ట్ర పంచాయితీరాజ్ ఉన్నత శాఖ అధికారులు జీవో జారీ చేయడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ జీవోతో రాష్ట్ర వ్యాప్తంగా 3972 మంది ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి కొత్త పే స్కేల్ వర్తించనున్నట్లు జీవోలో పేర్కొన్నారు. ఫిక్స్‌డ్ టెన్యూర్ ఉద్యోగులు, ఫీల్డ్ మినిస్టీరియల్, సపోర్టింగ్ స్టాఫ్, మండల సమాఖ్య, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు పే స్కేల్స్ నిర్ణయించారు. వారు నిర్వహిస్తున్న విధులు, విద్యార్హతల ప్రకారం పే స్కేల్స్ వర్తింపజేయనున్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఉద్యోగులకు ప్రభుత్వం కొత్త సంవత్సరాది ఉగాది కానుకగా కొత్త పే స్కేల్ అమలుకు జీవో జారీ చేయడంతో గత 23 సంవత్సరాలుగా వారు కంటున్న కలలు, ఆశలు నెరవేరాయి. వీరిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు. సెర్ప్ ఉద్యోగులు గ్రామల్లో సమర్ధవంతంగా అమలు చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం వారికి ఎంతో ప్రయోజనం కల్పించే నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సెర్ప్ ఉద్యోగుల జాబ్ చార్టు ప్రభుత్వం రూపొందించింది. గ్రామాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తారు. పొదుపు పాటించేలా చర్యలు తీసుకుంటారు. సంఘ సభ్యులకు సలహాలు, సూచనలు, శిక్షణ ఇస్తారు. స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విషయమై చర్యలు తీసుకుంటారు. కుటీర పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తారు. ఆర్థికపరమైన అసమానతలు లేకుండా చూస్తారు. ప్రభుత్వం రూపొందించిన జాబ్‌చార్టు అమలులో సెర్ప్ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో చిత్తశుద్దితో పనిచేస్తారు. 2001లో అప్పుడున్న ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థను ఏర్పాటు చేసి అందులో పని చేసే వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించింది. వారి వారి కేడర్ ప్రకారం గౌరవ వేతనాన్ని అందజేశారు. ఐదు సంవత్సరాలకొకసారి తిరిగి రెన్యువల్ చేశారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో పాటు ఎన్నో విధులు, భాద్యతలను నిర్వహిస్తున్న తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. డిఎ, హెచ్ఆర్ఎ, పే స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళనలు కూడా చేపట్టారు. ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేశారు. వారి విజ్ఞప్తి, పోరాటాల ఫలితంగా ముఖ్యమంత్రి కెసిఆర్ శాసనసభలో ఇచ్చిన హామీ అమలులో భాగంగా కొత్త పే స్కేల్ వర్తింపజేస్తూ జీవో జారీ చేశారు. నూతన పే స్కేల్ ప్రకారం సెర్ప్ ఉద్యోగులకు కనీస స్కేల్ రూ. 19,000 - 58,850, గరిష్ట స్కేల్ రూ. 51,320 - 1,27,310 వర్తించనుంది. కేడర్ ఉద్యోగాల ప్రకారం కొత్త పే స్కేల్ అమలు చేస్తుండడంతో ప్రభుత్వంపై అదనపు భారం కూడా పడనుంది. అయినప్పటికీ సీఎం కెసిఆర్ ఇచ్చిన హామీ అమలుకు కట్టుబడి జీవో జారీ చేయడం పట్ల సెర్ప్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ సంఘం నాయకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం కావడంతో వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

### -ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



**మహబూబాబాద్, మార్చి22, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ఉగాది సందర్భంగా ప్రతి ఒక్కరు నూతన లక్ష్యాలతో జీవితాన్ని ప్రారంభించాలని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు ఆకాంక్షించారు. ఉగాది పర్వదినాన్ని పూరస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది పచ్చడి తయారుచేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తీపి, చేదు, వగరు, పులుపు, కారం, ఉప్పు వంటి ఆరు రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడితో ఈ ఉగాది మనందరికి సంపూర్ణమైన ఆయురారోగ్యాలని ప్రసాదించాలని కోరారు. అనంతరం జిల్లా ప్రజలందరికి శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్‌సిఐ సతీష్, రూరల్ సిఐ రమేష్‌నాయక్, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌకగా ఆర్‌టిసి కార్గో సేవలు..

(మొదటి పేజీ తరువాయి..)

అందిస్తున్నారు.

వినియోగదారుల పార్సిళ్లను వేగంగా వారి స్థానాలకు చేర్చడమే కాకుండా సురక్షిత ంగా అందిస్తున్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 41కార్గో పార్శిల్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. నాలుగు కార్గో బస్సులు, 2 మిని బస్సులు, 4 క్లోజ్డ్ ఎంటిఎస్ వాహనాలు, 2 ఓపెన్ లారీ మోడల్ వాహనాలు, 10ఎంటిఎస్ వాహనాలు పనిచేస్తున్నాయి. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7డిపోల పరిధిలో 7.39లక్షల పార్శిళ్లు బుక్‌కాగా..రూ.8.46కోట్ల ఆదాయం సమకూరింది. ఇటు ఆర్‌టిసిని నష్టాల నుంచి గట్టెక్కించడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

**41చోట్ల సేవలు..**

ఉమ్మడి జిల్లాలో 41చోట్ల కార్గో సేవలు విస్తరించాయి. గతంలో కేవలం 19చోట్ల మాత్రమే అందుబాటులో ఉండేది. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో ఆదరణ పెరిగింది. ప్రతి మండలంలో పార్సిల్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఉమ్మడి జిల్లాతో పాటు వివిధ మండలాలకు సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. హాలియా, నాగార్జునసాగర్, నాంపల్లి, కొండమల్లేపల్లి, చౌటుప్పల్, చిట్యాల, మునుగోడు, గరిడేలప్లి, నూతన్‌కల్, నాగారం, మోతె, తుంగతుర్తి, అర్వపల్లి, మద్దిరాల, నకిరేకల్, నార్కెట్‌పల్లి, ఆత్మకూరు(ఎం), మోత్కూరు, తిరుమలగిరి(తొండ), మేళ్లచెర్వు, మునగాల, హుజూర్‌నగర్ మండలకేంద్రాల్లో కార్గో సేవలు ప్రారంభమయ్యాయి.

**యువతకు ఉపాధి...**

కార్గోసేవలతో ఓ వైపు ఆర్‌టిసికి ఆదాయంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుంది. ఉమ్మడి జిల్లాలోని 7డిపోల పరిధిలో ఆర్‌టిసి 7 సర్వీసు పాయింట్లతో పాటు 34మంది ఏజెంట్లను నియమించారు. వారికి కార్గో వ్యాపారంలో భాగస్వామ్యం కల్పించారు. ఆసక్తి కలిగిన మరింతమంది నిరుద్యోగులకు ఫ్రాంచైజీ ఏజెన్సీలు ఇవ్వడానికి కూడా ఆర్‌టిసి అధికారులు సిద్ధంగా ఉన్నారు.

**కార్గో ద్వారా వివిధ రకాలు సేవలు..**

కార్గో ద్వారా అంగన్‌వాడీ సరుకుల రవాణా, రైతులకు సంబంధించి పత్తి, సీడ్స్, ఎరువులు తదితరవి తక్కువ చార్జీలతో రవాణా చేస్తుండటంతో ఆర్‌టిసి కార్గోసేవలు వినియోగదారుల ఆదరణ చూరకొంటున్నాయి. వీటితోపాటు అటు ప్రభుత్వ పరంగా ఉన్న అంగన్ వాడీ, ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు తదితర సేవలు అందిస్తోంది. పండుగలకు, శుభకార్యాలకు వివిధ రకాల నూతన పథకాలను తీసుకొస్తున్నారు. ప్రైవేటుకు దీటుగా కార్గోసేవలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి ఆర్‌టిసి కార్గో ద్వారా ఇప్పటివరకు బుక్ అయిన పార్శిళ్లు వచ్చిన ఆదాయ వివరాలు ఇలా...

జిల్లాలో కార్గో సేవల ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7 డిపోల పరిధిలో కార్గోసేవలు ప్రారంభమైన నాటినుంచి ఇప్పటివరకు 7,39,923 పార్శిళ్లు, కొరియర్ కవర్ల రవాణా ద్వారా రూ.8,46, 55,682 ఆదాయం ఆర్జించింది.నల్లగొండ డిపో పరిధిలో 2,01, 586 పార్శిల్లు బుక్ కాగా, రూ.2,28,19,295 ఆదాయం వచ్చింది. దేవరకొండ డిపో పరిధిలో 62,926 పార్శిళ్లు బుక్‌కాగా, రూ.64,08,774 ఆదాయం వచ్చింది. నార్కెట్‌పల్లి డిపో పరిధిలో 43,653పార్శిళ్లు బుక్ కాగా, రూ.51,64,296 ఆదాయం వచ్చింది. మిర్యాలగూడ డిపో పరిధిలో 1,56,798 పార్శిళ్లకుగాను రూ.1, 93, 12,098 ఆదాయం లభించింది. యాదగిరిగుట్ట డిపో ద్వారా 45,749పార్శిళ్లకు గాను రూ.46,99,666 ఆదాయం వచ్చింది. కోదాడ డిపో పరిధిలో 92,584పార్శిళ్లు బుక్‌కాగా రూ.1,04,84,044 ఆదాయం వచ్చింది. సూర్యాపేట డిపో పరిధిలో 1,36,627పార్శిళ్లకు గాను రూ.1,57, 67,508 ఆదాయం సమకూరింది.

**ప్రతి గ్రామంలో సేవలందిస్తాం..**

కార్గో సేవలు ప్రతి గ్రామానికి అందుబాటులోకి తీసుకొస్తామని నల్లగొండ కార్గో డిఎంఈ శ్యామ్ తెలిపారు. మరిన్ని మార్గాల్లో త్వరలో విస్తరిస్తాం. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ కార్గో సేవలను మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు.

# ఘనంగా పక్రసావలి జాతర ఏర్పాట్లు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 22:**



మండల కేంద్రంలోని ధామెర గ్రామంలో గత రెండు వందల సంవత్సరాలుగా కొనసాగుతున్న పక్రిస వలి జాతర ఏర్పాట్లు నిర్వాహకులు అంగ రంగ వైభంగా చేశారు. ప్రతీ యేడు నిర్వహిస్తున్న ఈ జాతరకు మండల కేంద్రంలోని చుట్టూ నాలుగు జిల్లాల ప్రజలు కుల మతాలకు అతీతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతి సంవత్సరం ఉగాధి పర్వదినం పురష్కరించుకుని దామెర గుట్టపై పరమ భక్తుడైన పక్రిస వలి జాతర నిర్వహిస్తారని కులమతాలకు అతీతంగా భుక్తులు జెండాలు పట్టుకుని గుట్టపైకి ఎక్కుతారని అన్నారు. గుట్టపైన ఉన్న పక్రిస వలి సమాధిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని ఇక్కడి ప్రజల నమ్మకంగి చెబుతున్నారు.

# కమలపూర్ గ్రామ రెడ్డికుల అధ్యక్షునిగా తిరుపతి రెడ్డి

**కమలాపూర్ ప్రభాతవార్తమార్చి22:**



కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయిది రెడ్డికులానికి అధ్యక్షునిగా కట్కూరి తిరుపతి రెడ్డి ఏకగ్రీంగా ఎన్నిక య్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంఘంలో ఎప్పుడూ చురుకుగా పాల్గొనే నాకు గ్రామ కులసంఘం నాయకులు మిత్రులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని కులం సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అధ్యక్షునిగా ఎన్నిక కావడానిక సహకరించిన మండల జిల్లా గ్రామ నాయకులకు కుల పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా పల్లె కర్ణాకర్ రెడ్డి, సెక్రెటరి కట్కూరి జైపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా కట్కూరి వెంకట్ రాంరెడ్డి, కోశాధికారి కట్కూరి చంద్రా రెడ్డి, డైరెక్టర్స్ ఎండ్లపెల్లి తిరుపతి రెడ్డి, పెండ్యాల చంద్రారెడ్డి, పల్లె కొంరారెడ్డి,చల్లా సుధాకర్ రెడ్డిలు ఉన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి మార్చి 22 ప్రభాతవార్త**



ఉగాది పర్వదినం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెం చులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ లయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. అనంతరం శ్రీస్వామివారి గరుడవాహనసేవ కార్యక్రమాన్ని గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కవి సమ్మేళనాలతో కవులకు ప్రోత్సాహం

*కోదాడ రూరల్, మార్చి 22 ప్రభాతవార్త*

కవి సమ్మేళనాలతో రచయితలకు ప్రోత్సాహం లభిస్తుందని సాహితీవేత్తలు విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు మంత్రిప్రగడ భరతారావు, శ్రీరామకవచం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ గుంటి రఘునాధస్వామి ఆలయంలో ఉగాది సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పాశ్చాత్య సంస్కృతిలో కవులకు, సాహితీవేత్తలకు గుర్తింపు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కవి సమ్మేళనాలు సాహిత్య అభిరుచికి ప్రతీకలు అన్నారు. ప్రతి ఉగాది సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహిస్తూ కవులను, సాహితీవేత్తలను ప్రోత్సహిస్తున్న గుంటి రఘునాధస్వామి దేవాలయ కమిటీ వారు అభినందనీయులన్నారు. 40 మంది కవులు పలు సామాజిక, ఆధ్యాత్మిక, సాహిత్మయ అంశాలపై కవితలు రాసి చదివి వినిపించారు. అనంతరం కవులను ఆలయ కమిటీ ఆధ ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రచయిత సరికొండ నరసింహ రాజు రచించిన వర్ణాలు లేని వాక్యాలు అనే పుస్తకాన్ని ఆవిష ్కరించారు. ఎస్ఎస్‌రావు అధ్యక్షతన జరిగిన ఉగాది కవి సమ్మేళన కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుడుగుంట్ల రంగయ్య,



ఎక్సైజ్ అధికారి సోమిరెడ్డి, కోదాడ రచయితల సంఘం అధ్యక్షుడు పుప్పాల కృష్ణమూర్తి, నరసింహరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు వేనేపల్లి శ్రీనివాసరావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొమరగిరి రంగారావు, కాటేపల్లి నర్సింహరావు, గెల్లా లక్ష్మీనారాయణ, పూజారి సిహెచ్. రాఘవాచార్యులు, బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాయంలో ఉగాది పర్వదిన వేడుకలు

*కోదాడ రూరల్, మార్చి 22 ప్రభాతవార్త*



శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపి అందరూ సుఖసంతోషాలతో జీవించాలని టిడిపి మాజీ రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వర రావు, నంబూరి సూర్యంలు పేర్కొన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు రామప్పశాస్త్రి పంచాంగ పఠనం చేశారు. అనంతరం తెలుగు సంవత్సరాది విశిష్టతను వివరించారు. శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరుగుతుందన్నారు. ఆయా రాశుల వారికి ఈ సంవత్సరంలో కలిగే ఫలాలను వివరించారు. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, ఉన్నం హనుమంతరావు, కొల్లు గణేష్, పల్లపు నాగేశ్వరరావు, బొంత థామస్, ఏటుకూరి సురేష్, ఈవిఆర్, కోదాడ రేవంత్‌రెడ్డి, మేకల తుకారం, సోమపంగు సహదేవ్, చల్లా బాబు, షేక్ బాబా, బండారు అశోక్, బావన సత్యం, హబీబ్, సూరిబాబు, వనపర్తి నాగేశ్వరరావు, పేరయ్య, టేకుమట్ల దుర్గారావు, బండారు వెంకటేశ్వర్లు, కనగాల రవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతుడు ఈదర సత్యనారాయణ

*కోదాడ టౌన్, మార్చి 22 ప్రభాతవార్త*

విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఈదర సత్యనారాయణ మృతికి సిపిఎం పార్టీ ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలియజేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష భావాలు కలిగి యుటిఎఫ్‌లో పనిచేస్తూ ఉపాధ్యాయ రంగాన్ని పెంపొందిస్తూ అన్ని వేళలా విద్యార్థులకు విద్యను అందిస్తూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు చేశారన్నారు. ఉద్యోగ విరమణ తరువాత సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిగా పనిచేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించి గత ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరుస్తూ కోదాడ పట్టణంలో ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు నిర్వహించిన వ్యక్తి ఈదర సత్యనారాయణ అన్నారు. పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడిగా కొనసాగి ప్రజల యొక్క మన్ననలు



పొందిన వారి పోరాట స్ఫూర్తిని అందుకుని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, ముత్యాలు, కోటగిరి వెంకటనారాయణ, రాధాకృష్ణ, రెహమాన్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, భీమయ్య, నవీన్, మరియన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

*నడిగూడెం, మార్చి 22 ప్రభాతవార్త*



స్థానిక గ్రామపంచాయితీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న ఎల్. లింగయ్య మృతి చెందడంతో బుధవారం దాతలు ముందుకు వచ్చి మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. రిమ్స్ ఆసుపత్రిలో హెడ్ నర్స్‌గా పనిచేస్తున్న దున్నా ప్రమీల రూ. 1000 ఆర్థిక సహాయం అంద జేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శింగా ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రకాష్, దున్నా శ్రీనివాస్, అభి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న హోంగార్డు సంజీవరావు

*కోదాడ టౌన్, మార్చి 22 ప్రభాతవార్త*



రంగా థియేటర్ చౌరస్తాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు సంజీవరావుకు ట్రాఫిక్‌లో రూ. 15 వేలు ఉన్న పర్సు దొరికింది. అతను వెంటనే కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి పర్సు దొరికిన విషయాన్ని తెలియపర్చగా ఈ లోగా భాదితుడు నా పర్సు పోయిందని పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. అతడిని విచారించి భాదితుడు పోలవరం గ్రామానికి చెందిన వీరనాగులుగా గుర్తించి రూ. 15 వేలు, పర్సును డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సిఐ శివశంకర్ చేతుల మీదుగా అందజేశారు. మానవత్వం చాటుకున్న హోంగార్డును డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, సిఐ శివశంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి

*నడిగూడెం, మార్చి 22 ప్రభాతవార్త*

వడగండ్ల వాన, గాలులకు పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయినందున పరిహారం మంజూరు చేసి ఆదుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావ, సీనియర్ నాయకులు దొంతగాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వరి, మొక్కజొన్న, మిరప పంటలతో పాటు మామిడి తోటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి పంపిన నేపథ్యంలో పరిహారం మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని పలు మండలాల్లో వరి పైర్లు నేలకొరిగి మామిడి కాయలు నేలరాలి భారీ నష్టం వాటిల్లిందన్నారు. ఎకరం వరికి రూ. 10 వేలు నష్టపరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు


*నడిగూడెం, మార్చి 22 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శోభకృత్ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి ఇళ్ల గుమ్మాలకు మామిడి తోరణాలను అలంకరించారు. కొత్త దుస్తులను ధరించారు. ఆలయాల్లో చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, షిర్డి సాయిబాబా మందిరాలు భక్తులతో పోటెత్తాయి. నూతన తెలుగు సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని, విజయాలు సాధించాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు రాజశేఖరశర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడిని సేవించారు. ఉగాది ప్రాధాన్యతను వివరించారు. రామాపురం, సిరిపురం, వల్లాపురం, రత్నవరం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లో ఉగాది పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సంవత్సరం వర్షాలు, పంటలు, వ్యాపారాలు, రాజకీయ పరిణామాలు, పార్టీల భవిష్యత్ ఎలా ఉండనుందో వేదపండితులు పంచాంగ శ్రవణంలో తెలియజేశారు. రాశి ఫలాలు, ఆదాయ వ్యయాలను వివరించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

*అనంతగిరి, మార్చి 22 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన అనంతగిరి, చుట్టుపక్కల గ్రామాల్లో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శోభకృత్ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి ఇళ్ల గుమ్మాలకు మామిడి తోరణాలను అలంకరించారు. కొత్త దుస్తులను ధరించారు. ఆలయాల్లో చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మండల కేంద్రం లోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామ పురోహితులు తీర్థం వెంకటేష్‌శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన తెలుగు సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని, విజయాలు సాధించాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు రాజశేఖరశర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడిని సేవించారు. ఉగాది ప్రాధాన్యతను వివరించారు.

## తీన్మార్ మల్లన్నను విడుదల చేయాలి

*నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త*

జనహితం కొరకు సమాజ హితం కొరకు పని చేస్తున్న ప్రశ్నించే గొంతుకను నిర్బంధించడం అక్రమమని ఆయనని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని అక్కెనపల్లి ఎఫ్‌సిఎస్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# అనాధాశ్రమంలో అన్నదానం

మునగాల, మార్చి 22 ప్రభాతవార్త



నవ్వుల రారాజులు ఫేస్ బుక్ గ్రూప్ వారి సహకారంతో బుధవారం మండల పరిధిలోని ముకుందాపురం ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలు రాజకీయాలు, వినోదాలు, హాస్యాలకు పరిమితం కాకుండా ఒక సామాజిక దృక్పథంతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి భాస్కర్‌రావు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, పర్వతనేని సందీప్, వెంకటేశ్వర కార్ ట్రావెల్స్ యజమాని ఈవిఆర్ ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

మునగాల, మార్చి 22 ప్రభాతవార్త



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మునగాల, మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన తెలుగు సంవత్సరాది అయిన ఉగాది వేడుకలను గ్రామాల్లో సందడి వాతావరణం మధ్య పండుగను జరుపుకున్నారు. ఉగాది అనగానే రైతులకు గోమాత పూజ, ఏరువాక తదితర కార్యక్రమాలు చేపట్టే విషయం తెలిసిందే. వ్యాపారస్తులు ఉగాది సందర్భంగా పూజా కార్యక్రమాలు చేపట్టి కొత్త దస్త్రాలను ప్రారంభించారు. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున నిర్వహించే తెలుగు సంవత్సరాదిలో రాశి ఫలాలు వివిధ దేవాలయాల్లో పంచాంగ శ్రవణ ద్వారా ఆలయ అర్చకులు రాశుల ఆధారంగా వివరించారు. తొలుత షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని చేపట్టి సేవించారు. గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంకరించారు. శోభకృత్ నామ సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు కలగాలని పూజించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పానియాలు సేవిద్దాం

నల్లగొండ టౌన్, మార్చి 22 ప్రభాతవార్త



స్థానిక గడియారం సెంటర్‌లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం హానికరమైన కృత్రిమ పానియాలు మానేద్దాం - ప్రకృతి పానియాలు సేవిద్దాం అనే నినాదంతో ఉగాది పచ్చడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పానియాల వల్ల ఆరోగ్యాలకు ఎంతో మేలు జరుగుతుందని, కృత్రిమమైన పానియాల వల్ల ఆరోగ్యాలు పాడవుతాయన్నారు. అందరూ ప్రకృతి పానియాలు సేవించి ఆరోగ్యాలు కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్, జిల్లా జన విజ్ఞాన వేదిక కమిటీలను ఆయన అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి పానియాలను అందజేసి ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, నన్నూరు వెంకటరమణారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశం, చంద్రశేఖర్‌రెడ్డి, సైదులు, శేఖర్‌రెడ్డి, సిహెచ్. అరుణ, గేర నరసింహ, నల్లపురాజు వెంకన్న, రమాదేవి, మురళి, ఎరనాగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

మునగాల, మార్చి 22 ప్రభాతవార్త



మండల పరిధిలోని కలకోవ గ్రామంలో సీతారామాంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కృషి, మంత్రి జగదీష్‌రెడ్డి పట్టుదలతో రూ. 50 లక్షలు నిధులు మంజూరు కావడంతో పునర్నిర్మాణ పనులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ కొంపల్లి సుజాత వీరబాబు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి నిర్మాణ పనులు చేపట్టారు. దేవాలయ కమిటీ చైర్మన్ జుకూరి అంజయ్య దంపతులు, ఎంపిటిసి గన్నా భవాని నర్సింహారావు దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈదర మృతి యుటిఎఫ్ సంఘానికి తీరని లోటు

కోదాడ రూరల్, మార్చి 22 ప్రభాతవార్త

టిఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఈదర సత్యనారాయణ మృతి యుటిఎఫ్ సంఘానికి తీరని లోటని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో మృతి చెందిన ఈదర సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయుల సమస్యలపై జరిగిన పోరాటాల్లో ఈదర సత్యనారాయణ కృషి చిరస్మరణీయమన్నారు. ఈదర ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. అనిల్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు ధనమూర్తి, మాజీ కార్యవర్గ సభ్యులు కెవి మంగా, సీనియర్ నాయకులు సనత్‌కుమార్, గద్దం వెంకటరెడ్డి, చుండూరు ప్రసాదరావు, సుబ్బారావు, హమీద్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన నూతన భవన నిర్మాణం కోసం శంకుస్థాపన

గుర్రంపోడ్, మార్చి 22, ప్రభాతవార్త :



మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో గత ఎలక్షన్స్ సమయంలో ఇచ్చిన హామీ మేరకై తేరా చిన్నపరెడ్డి భవనం నిర్మాణ స్థలాన్ని ఇప్పించారు. ఆ స్థలంలో కుమ్మరి కులస్తులందరూ కలిసి భవన నిర్మాణం కొరకై శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్‌రెడ్డి, జోగు శ్రీను, వెంకటాపురం అచ్చాలు, బొడ్డుపల్లి జానయ్య, బొడ్డుపల్లి రాంబాబు, వెంకటాపురం విష్ణు, బొడ్డుపల్లి నరసింహ, బొడ్డుపల్లి శంకరయ్య, వెంకటాపురం కొండలు, బొడ్డుపల్లి శ్రీరాములు, వెంకటాపురం భిక్షం, బొడ్డుపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి శ్రీను, బొడ్డుపల్లి అయోధ్య, సిలివేరు అంజయ్య, వెంకటాపురం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పంచాంగ శ్రవణం

చిట్యాల, మార్చి 22 ప్రభాతవార్త



ఉగాది పండుగను పురస్కరించుకుని స్థానిక శివాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాలయ పూజారి దౌలతాబాద్ వాసుదేశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి శోభకృత నామ సంవత్సర పంచాంగాన్ని పఠించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ బాధ్యుడు రంగా వెంకన్న , పందిరి శ్రీనివాసులు, చందా రవీందర్, బాదం భిక్షపతి, వెలుపల్లి శంకరయ్య, వల్లాల చంద్రయ్య, శీలా సత్యనారాయణ, వేలుపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లిఖార్జునస్వామి కళ్యాణం

చిట్యాల, మార్చి 22 ప్రభాతవార్త



పట్టణంలోని భువనగిరి రోడ్డులో మల్లన్న గుట్టపై శ్రీ మల్లిఖార్జునస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఏళ్ల వంశస్తులు ఉగాది పర్వదినం రోజున ఘనంగా జరుపుకున్నారు. మల్లన్న దేవుని పండుగను పురస్కరించుకుని అనాధిగా స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలో ఏళ్ల వంశస్తులు డోలు వాయిద్యాలతో రంగు రంగుల పూలతో అలంకరించబడిన గంపలతో గుట్ట మీదకు వెళ్లారు. స్వామి వారి విగ్రహాన్ని మోసుకుని వెళ్లి అగ్నిగుండాలలో నడిచారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు, పలు పార్టీల నాయకులు పాల్గొని స్వామి వారి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మంత్రి జగదీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సంజయ్‌దాస్ గౌడ్


చిట్యాల, మార్చి 22 ప్రభాతవార్త



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మంత్రి జగదీష్‌రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి జగదీష్‌రెడ్డికి జ్ఞాపికను బహుకరించారు. నూతన తెలుగు సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, మళ్లీ సీఎం కెసిఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి జగదీష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# విద్యార్థి మృతికి నివాళులు

శాలిగౌరారం, మార్చి 22 ప్రభాతవార్త



మండలంలోని శాలిలింగోటం గ్రామానికి చెందిన కొప్పుల యశ్వంత్(10) సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నాగారం బిసి గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 16న నీటి ట్యాంకు గోడ కూలిన ప్రమాదంలో యశ్వంత్‌కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. ఆరు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న యశ్వర్ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ బుధవారం యశ్వంత్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాక రాములు, సర్పంచ్ పాక మౌనిక యాదయ్య, శాలిగౌరారం సర్పంచ్ బట్ట హరిత వీరబాబు, ఆర్ఐ నవీన్, చెవుగాని అశోక్, బందారు శ్రీను, బందారు వేణు, బైరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామప్రజలు సుభిక్షంగా ఉండాలి

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త

గ్రామ ప్రజలందరూ తెలుగు సంవత్సర ఫలితాలతో సుభిక్షంగా ఉండాలని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు గ్రామ సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు గుండెపూడి జానకిరామశర్మ అర్చకత్వంలో నిర్వహించారు.బుధవారం తెలుగు సంవత్సరాది సందర్భంగా గ్రామ ప్రజల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ వివరాలను తెలిపారు.కార్యక్రమంలో సోమ యుగంధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాశం గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి,గోపాల్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కనుల పండువగా ఉగాది సంబురాలు

### భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కోరుట్ల, ప్రభాతవార్త







తెలుగు శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీసాయిబాబా, శ్రీవేంకటేశ్వర, శ్రీవేణు గోపాల స్వామి, శివ మార్కండేయ కోటి నవదుర్గా, నగరేశ్వర, శ్రీమహదేవస్వామి, శ్రీఅయ్యప్ప, జ్ఞాన సరస్వతీ మాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకొని, పచ్చడిని ప్రసాదంగా సేవించారు. అనంతరం పలు ఆలయాల్లో అర్చకులు పంచాంగశ్రవణం చేశారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకులు సురభి నవీన్, కాంగ్రెస్ కార్యాలయంలో జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఆలయాల నిర్వాహకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

### కథలాపూర్‌లో...

కథలాపూర్ : మండలంలోని సిరికొండ గ్రామంలో శ్రీరాంయూత్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో క్షేమంగా ఉండాలన్నారు. ఉగాది పండుగతోనే కొత్త పంచాంగం, కొత్త పండగలు ప్రారంభముతాయనిన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు రవికుఉమార్, శ్రీనివాస్, లింబాద్రి, సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీధర్, రాజశేఖర్, అనీల్, విజయ్, శ్రీధర్, వంశీ, శ్రీరాం, వరుణ్, వినేష్, తేజ భూమేశ్వర్, పునిత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్‌నగర్‌ను దత్తత తీసుకుంటా

**బతికి ఉన్నంత వరకు మీ వెంటే ఉంటా**

**అందరికీ అండగా నిలుస్తా**

**టీఆర్‌నగర్‌లో నాలుగు దశాబ్దాల అనుభందం ఉంది.**

**టిఆర్‌నగర్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించి,జెండా ఆవిష్కరణ**

**ఉద్వేగంగా మాట్లాడిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



టిఆర్‌నగర్ దత్తత తీసుకొని బతికున్నంత కాలం మీ వెంటే ఉంటానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 47,48 వార్డులోని తారకరామనగర్‌లో బుధవారం ఉగాది పండుగ రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రారంభించి కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహిళలు, యువకులను ఆప్యాయంగా పలుకరించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ టిఆర్‌నగర్‌తో నాలుగు దశాబ్దాలుగా ప్రత్యేక అనుబంధం ఉందని,దేశంలోని అన్ని మతాల ప్రజలు,కుల,మతాలకు అతీతంగా నివసిస్తూ,టిఆర్‌నగర్ మినీ భారత దేశంగా ప్రసిద్ది చెందిందని,తెలంగాణ ఏర్పాటు అయితే మెరుగైన అవకాశాలు లభిస్తాయి.అని భావిస్తే నిరాశే ఎదురైంది.నేటి ప్రభుత్వం నిరుపేద వర్గంగా గుర్తించేందుకు అవసరమైన రేషన్‌కార్డు కూడా ఇవ్వడం లేదన్నారు.దీంతో ఇళ్లులేని వాళ్లు ఇళ్లకోసం ధరఖాస్తు చేసుకోలేక పోయారు.

# మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం

### ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో మున్నూరుకాపు వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉత్సవాలను పాతబస్టాండ్ దగ్గర ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌లను సంఘ నాయకులు పూలబొకెను అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.జెడ్పి చైర్‌పర్సన్ చేతుల మీదుగా ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి పచ్చడితో పాటు బూరెలను అందరికి అందజేశారు.చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో కొత్త ఆశలు ఆశయాల ఆలోచనలతో అంతా మంచే జరగాలని అన్నారు.ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మన జీవితంలోని ఒడుదుడుకులను గుర్తు చేస్తాయని అన్నారు.సంఘం ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు కాపు వర్తక వ్యాపార సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దీటి అంజయ్య పటేల్,ప్రధాన కార్యదర్శి జంగిలి రవికుమార్,జిల్లా అధ్యక్షులు బాదినేని రాజేంధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి రాజ్‌కుమార్, కౌన్సిలర్లు బండారి నరేంధర్, తోటమల్లికార్జున్, పిట్ట ధర్మరాజు,కొలగాని సత్తన్న, వోడ్నాల రాజశేఖర్,పుప్పాల శ్రీధర్, అరిగెల శ్రీనివాస్,డా.యం శ్రీనివాస్,ఆడప గంగన్న, అత్తినేని శ్రీనివాస్,కందుకూరి రవిబాబు, సాసాల మల్లికార్జున్,రాచకొండ శ్రీనివాస్,జంగిలి చంద్రమౌళి, భారతపు లింగారెడ్డి,సిరిపురం రాజేశం, చిట్ల శ్రీనివాస్,పిట్ట రాజన్న,పడాల తిరుపతి, పుప్పాల రాజేష్,సిద్ధి దశరథం, ములాసపు రాజన్న,తీగల శ్రీనివాస్,ఎర్ర నర్సన్న, ముస్కె శ్రీనివాస్,మాసం రమేష్,గాదె అశోక్,ఆరె రాజన్న,చెట్టపల్లి మోహన్,నీలి ప్రతాప్,ముద్దం రాములు,బూసి రాములు,జింగిలి అనిల్,పుప్పాల సత్యనారాయణ,ముద్దం దుబ్బ రాజం, ములాసపు మల్లేషం,తిరందాస్ శంకర్, మామిడి సాగర్,అర్ధ మల్లేషం,కూసరి రవీంధర్, అయ్యోరి రాజన్న,కూసరి రాజు,కొత్త నరేష్, సర్వ దేవేంధర్,తిరుపురం రాంచందర్, మెరుగు శ్రీనివాస్, సీపతి శ్రీనివాస్,బారతపు రాజన్న, దిండిగాల శ్రీనివాస్,తిరందాస్ రాజేంధర్,జున్ను సంతోష్,అమిరిశెట్టి మల్లారెడ్డి,అర్ధ నరేష్,ముద్దం కిషన్,గంగం స్వామి,చిట్ల అశోక్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతే దేశానికి వెన్నుముక

### - ఎమ్మెల్యే తనయుడు విశ్వజిత్ నాయక్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

రైతే దేశానికి వెన్నుముక అని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు తనయుడు విశ్వసిత్ నాయక్ అన్నారు. బుధవారం ఉగాది పర్వదిన సందర్భంగా వారి వ్యవసాయ పొలంలో ఆరుకొని వ్యవసాయ పొలంలో ఎండ్లతో వ్యవసాయ పొలాన్ని పంట పొలంగా మార్చడానికి మొదట చేసే పద్ధతి ఎడ్లతో చేశారు.అనంతరం పొలంలో ప్రత్యేక పూజలు చేపట్టారు.

# ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని తుర్తి గ్రామ శివారులోని గుట్టపై శ్రీఆంజనేయస్వామి వెలిచారు. కాగా ఆంజనేయస్వామిని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు, వేములవాడ నియోజకవర్గ నాయకులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించుకొనిఆయన నిర్మాణం కోసం రూ. 10వేలను కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని పెగ్గెర్ల గ్రామంలో శ్రీలక్ష్మీ ్మ నరసింహస్వామి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి, జగిత్యాల జిల్లా జడ్పీ చైర్మెన్ దావ వసంతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. గ్రామసర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులను ఇరువుని ఘనంగా సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే మండలంలోని తుర్తి గ్రామానికి చెందిన ఎం.నర్సయ్యకు సీయం సహాయ నిధి నుండి విడుదలైన రూ. 36వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, వైస్ చైర్మెన్ లింబాద్రి, ఎంపీపీ గంగ్ర కిరణ్‌రావు, సర్పంచ్‌లు జావిడి ప్రతాప్‌రెడ్డి, గజ్జల స్వామి, ఉప సర్పంచ్ గణేష్, జలపతిరెడ్డి, ఎంపీటీసీ రమేష్, నాయకులు రఫీ, దేవరాజం, నర్సయ , రాజేశం, మహేందర్, అంజయ్య, మహేందర్, హరీష్, రాజ్‌కుమార్, శ్రీధర్, శ్రీనివాస్, నరేష్, నర్సయ్య, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తాం

### - ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పిస్తూ విద్యార్థుల ఉన్నతికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యేజోగురామన్న అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. పనుల వివరాలను ప్రిన్సిపాల్ అనిత ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో ప్రతిపాదించిన పనులు పూర్తి కావొస్తున్నాయని వివరించారు. సిద్ధంగా ఉన్న ల్యాబ్‌లో కంప్యూటర్‌లు అందించాలని, శాశ్వత ప్రహరి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి,నాయకులు ఉన్నారు

# చిలకయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



పెన్‌పహాడ్, మార్చి 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ కొండేటి రజిని సుధాకర్ మామ కొండేటి చిలకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వారి గృహానికి విచ్చేసి చిలకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చిలయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, నాయకులు మామిడి అంజయ్య, పొదిల నాగార్జున, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, ఒగ్గు గోపి, ఇద్దు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ గుడి అర్చకులు మూల వెంకటగిరిచే పంచాంగం

ఆత్మకూర్‌ఎస్, మార్చి 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నసీంపేట గ్రామ పంచాయితీ ఆవరణలో జ్యోతిష్య పండితులు హనుమాన్ గుడి అర్చకులు మూల వెంకటగిరి చే పంచాంగ శ్రవణం జరపడింది గ్రామస్తులు ఈ శోభకృత్ నామ సంవత్సరం వ్యవసాయ పనులకు అనుకూలంగా ఉందా లేదా సకాలంలో వర్షాలు పడతాయా అని ఈ సంవత్సరం వాతావరనం అనుకూలంగా ఉందా అనే విషయాల గురించి తెలుసుకోవడంతో పాటు వారి యొక్క రాశిఫలాలను కూడా తెలుసుకోవడం జరిగింది. అనంతరం హనుమాన్ గుడి అర్చకులు వెంకటగిరి వారి పేరిట గోత్రనామాలతో అర్చనలు చేయడం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ములకలపల్లి రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు మూల ఎల్లయ్య, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ బోయిన ఐలయ్య, మామిడి వెంకన్న, దాసరి మన్సూరు, వంగవీటి శ్రీనివాసరావు, కాంపాటి సైదులు, అరపెల్లి తిరుపతయ్య, లింగాల వెంకన్న, సుక్కయ్య, లక్ష్మమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

నూతనకల్, మార్చి 22, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఉగాది పండుగ పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు శోబకృత నామ సంవత్సరం సంరద్భంగా వేకువ జామునే ప్రజలు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మామిడి తోరణాలతో ఇంటిని అలంకరించారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఇంటిలిపాది సేవించారు. తీపి, వగరు, ఉప్పు, కారం, చేదు, పులుపు, కలిగిన ఉగాది పచ్చడిని ఆనందంగా సేవించారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో దేవాలయాల్లో ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని శోభాకృత నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు ఈ సంవత్సవం ఏ ఏ రాశుల వారికి ఆదాయం , వ్యయం పూజ్యం, అవమానాలు ఎలా ఉన్నాయో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఆలయ చైర్మన్ పళ్ల వెంకన్న, సర్పంచులు తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, చూడి లింగారెడ్డి, ఎంపీటీసీలు పన్నాల రమమల్లారెడ్డి, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ తగాదాలతో వృద్ధుడి ఆత్మహత్య

తుంగతుర్తి, మార్చి 22, ప్రభాతవార్త:

ఆస్తి విషయంలో కుటుంబ తగాదాలతో వృద్ధుడు తీవ్ర మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామపంచాయితీలో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ డానియల్ తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన బానోతుటాకురు వయసు 60 సంవత్సరాలు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం 11 గంటలకు ప్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు అని తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు కుమారులు కలరు. గత కొన్ని రోజులుగా ఇంట్లో ఆస్తి విషయంలో కుటుంబ తగాదాలు జరుగుతున్నది దీంతో తీవ్ర మనస్థాపం చేంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడు భార్య బానోతు పూలమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండలంలో ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

తుంగతుర్తి, మార్చి 22, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఉగాది పండుగ పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు శోబకృత నామ సంవత్సరం సంరద్భంగా వేకువ జామునే ప్రజలు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మామిడి తోరణాలతో ఇంటిని అలంకరించారు. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఇంటిలిపాది సేవించారు. తీపి, వగరు, ఉప్పు, కారం, చేదు, పులుపు, కలిగిన ఉగాది పచ్చడిని ఆనందంగా సేవించారు. సాయంత్రం ఆయా గ్రామాల్లో దేవాలయాల్లో ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని శోభాకృత నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు ఈ సంవత్సవం ఏ ఏ రాశుల వారికి ఆదాయం , వ్యయం పూజ్యం, అవమానాలు ఎలా ఉన్నాయో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజలు పెద్దఎత్తున్న పాల్గొన్నారు.

## నూతన కురుమ సంఘం కమిటీకి ఘనంగా సన్మానం

ఆలేరు, మార్చి 22, ప్రభాతవార్త:

ఆలేరు పురపాలక సంఘంలో 6వ వార్డు బహదూర్ పేట కురుమ సంఘం ఇటీవల నూతన కమిటీని లాటరీ పద్దతి ద్వారా ఎన్నుకోవడం శ్రీ శుభకృత్ ఉగాది నామ సంవత్సరం సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టడంతో కురుమ సంఘం అద్యక్షులుగా బీదని కొమురయ్య పెద్ద కురుము వస్పరి నర్సయ్య, పూజారిగా కుళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పర్ష మహేష్, ప్రధాన కార్యదర్శి వస్పరి బాలరాజు, కార్యదర్శులుగా కుళ్ల నర్సింహులు, కుళ్ల జహంగీర్, శ్రీశైలం, చిన్న వెంకటేష్‌లను కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, మాజీ కురుమ సంఘం అద్యక్షులు కులపెద్ద సిద్దులు ఆధ్వర్యంలో బుధవారం బీరప్ప గుడి ఆవరణంలో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుళ్ల వెంకటేష్, జెట్టా బాలనర్సయ్య, కుండే సంపత్, కుళ్ల సిద్దులు, వస్పరి బాలయ్య, బాలస్వామి, బెజటి బాలయ్య, వస్పరి నర్సయ్య, బండు రాజమల్లయ్య, పల్లె మహేస్, తదితరులు పాల్గొన్నారు.



## జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి: నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్‌పహాడ్, మార్చి 22, ప్రభాతవార్త:



సీపీఎం జనయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని భక్తళ్లపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రములోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు జరుగుతున్న జన చైతన్యయాత్రలో భాగంగా ఈనెల 25, 26 తేదీల్లో సూర్యాపేట జిల్లాలో కోదాడ నుండి హుజూర్ నగర్, నేరేడుచర్ల మీదుగా మిర్యాలగూడెంకు చేరుకుంటుందని నెమ్మాది తెలిపారు. బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా సీపీఎం చేస్తున్న పోరాటాలకు లౌకిక, ప్రజాతంత్ర శక్తులు మద్దతు ఇవ్వాలనీ కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు అడివయ్య, పీరయ్య, రమేష్, గోపయ్య, చిరు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం



పెన్‌పహాడ్, మార్చి 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన కొండేటి బిక్షపతి కుమార్తె అనారోగ్యంతో మృతి చెందగా అదే గ్రామానికి చెందిన పేర్ల గణేష్ యాదవ్ గత వారం రోజులుగా హాస్పిటల్‌కు తిరిగి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్న బిక్షపతి కుటుంబానికి అండగా నిలిచారు. ఆర్థికంగా వారి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం 25 కేజీల బియ్యం, నిత్యావసర ఖర్చుల నిమిత్తం రూ.2000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి కుటుంబ సభ్యులు దాతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాజిరెడ్డిగూడెం దేవాలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం

అర్వపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:

జాజిరెడ్డిగూడెం శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో బుధవారం ఉగాది పర్వదినం పురస్కరించుకొని శుభకృత్ నామ సంవత్సరం పంచాంగం శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మోత్కూరు సోమయ్య శాస్త్రీ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం పంచాంగ శ్రవణం పట్టించారు. ఈ సంవత్సరం ఆదాయం, వ్యయ, రాజ్యపూజ్యం, అవమానాలు ఏ రాశి వారికి ఎలా ఉన్నాయో వివరించారు. గ్రామస్తులు కూర జహంగీర్, మీలా వెంకన్న, కూర శంకర్, మూడ సాయిలు, గోపాల్, పాక వీరేస్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సన్నిధిలో

### చొప్పదండి ఎమ్మెల్యే పూజలు

మల్యాల, ప్రభాత వార్త:



రంగా పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని నూతన సంవత్సర శ్రీ శోభకృత్ ఉగాది పర్వదినం సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట గ్రామ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గీతా మందిర్ లో పంచాంగ శ్రవణం

### -- భక్తిశ్రద్ధలతో ఉగాది పండుగ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని గీతా మందిర్ లో శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఆలయ అర్చకులు మరిగంటి సంతోషా చారి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఉగాది పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఉగాది పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని పంచాంగ శ్రవణాన్ని ఆలకించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఈ సంవత్సరం దాదాపు అన్ని రాశుల వారికి శుభ సూచికంగా ఉందని రైతులకు పంటలు బాగా పండుతాయని, ఎలాంటి కరువు రాదని చెప్పారు. ఈ సంవత్సరం పాడి పంటలు బాగా పండి రైతులకు లాభదాయకంగా ఉంటుందని, వ్యాపార రంగాల వారికి కూడా కలిసివస్తుందని వారు భక్తులకు తెలిపారు.

## బిజెపి నేతల బైక్ ర్యాలీ

వీణవంక, ప్రభాత వార్త:




ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని హిందూ ఏక్తా యాత్ర లో భాగంగా బుధ వారం బిజెపి నేతలు మండలంలోని మామిడాలపల్లి నుండి వీణవంక వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు, టెలికాం బోర్డ్ మెంబర్ నర్సింహా రాజు, జిల్లా నేతలు సురేష్, మల్లారెడ్డి, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, విద్యా సాగర్ రెడ్డి, మండల నేతలు మారం తిరుపతి రెడ్డి, ప్రశాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిఎస్ఆర్జెసి పరీక్షల కన్వీనర్ పి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.... నల్గొండ జిల్లాలోని టిఎస్ఆర్జెసి సర్వేల్ (బాలురు) కొరకు, టిఎస్ఆర్జెసి హసన్‌పర్తి (బాలికల) కొరకు రాష్ట్ర మెరిట్ ప్రాతిపదికన సీట్లు భర్తీ చేస్తారు. మిగతా జిల్లాల 33 గురుకుల కళాశాలల నందు ఆయా జిల్లాల మెరిట్, రోస్టర్ ఆధారంగా సీట్లను భర్తీ చేయడం జరుగుతుంది. అంతేకాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ రాష్ట్ర పాఠశాల, కళాశాలలు నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం




అడ్మిషన్లు కొరకు కూడా నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గల బాలుర జూనియర్ కళాశాలలైన పెద్దాపూర్ క్యాంప్ నంది మేడారం బాలికల జూనియర్ కళాశాలలైన తాటిపల్లి నేరెళ్ళ నందు ఒక్కొక్క కళాశాల నందు ఎంపిసి మొదటి సంవత్సరం 44 మంది విద్యార్థులకు అదే విధంగా బైపిసి మొదటి సంవత్సరం 44 మంది విద్యార్థుల అడ్మిషన్లు కొరకు నోటిఫికేషన్ విడుదలైంది. ప్రతి కోర్సు నందు ఓపెన్ కేటగిరి – 17, పిహెచ్‌సి – 01, సిఏపి – 01, ఎస్సి – 06, ఎస్టి – 02, బిసి ఏ – 03, బిసి బి – 04, బిసి డి – 03, బిసి ఈ – 02, ఈడబ్ల్యూఎస్ – 04 వారికి సీట్లు కేటాయించడం జరిగిందని కన్వీనర్ తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చివరి తేది మార్చి 31, 2023, పరీక్ష తేది మే 6, 2023 న జరుగునని, పూర్తి వివరాలకై సంప్రదించవలసిన వెబ్‌సైట్ టిఎస్ఆర్జెసి. సిజిజి. గౌట్. ఇన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎస్ఎస్‌సి 2023 పరీక్షకు అర్హతలు ఉండాలని, టిఎస్ఆర్జెసి సెట్ 2023 నందు వచ్చిన మెరిట్ రోస్టర్ ఆధారంగా సీటు కేటాయింపు జరుగుతుందని ఉమ్మడి జిల్లా పరీక్షల కన్వీనర్ శ్రీనివాస్ తెలిపారు.

## యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి బాలయ్య ఆవరణలోని కళ్యాణ మండలంలో ఉగాది పర్వదినం సందర్భంగా యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు నిర్వహించారు. శ్రీ మల్లికార్జున స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉగాది పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఒక్కో విభాగం నుండి ఒక్కొక్కరికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఉగాది పండుగ సందర్భంగా యాదవులకు ఉగాది పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందని ఈ సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా ఓదెల మల్లికార్జున స్వామి ఆలయం ఆవరణలో ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా నలుమూలల నుండి వచ్చిన యాదవ కుల బాంధవులకు ప్రత్యేక అభినందనలతో పాటు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్, జనరల్ సెక్రటరీ రాజ కొమురయ్య యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షులు కావటి రాజు యాదవ్, జాతీయ కౌన్సిల్ మెంబర్ కన్నబోయిన ఓదెల యాదవ్, ఓదెల జడ్పిటిసి గంట రాములు యాదవ్, కాల్వ శ్రీరాంపురం ఎంపిపి నూనేటి సంపత్ యాదవ్, గొర్ల కాపరి సంఘం డైరెక్టర్ తాత రాజు యాదవ్, వివిధ గ్రామాల యాదవ కమ్యూనిటి సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గొర్లకాపుర సంఘం అధ్యక్షులు వివిధ మండలాల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో ప్రత్యేక పూజలు

వీణవంక, ప్రభాత వార్త:



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వీణవంక మండల కేంద్రంలోని శివాలయ గర్భగుడిలో స్వామికి జలాభిషేకం, పాలాభిషేకం చేయడానికి ఆలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీనివాస్ ఏర్పాట్లు చేయగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి ప్రత్యేక పూజలు చేసి బిక్షాలతో పాటు తదితర వాటిని సమర్పించారు.

## కవికి ఆత్మీయ సత్కారం అందజేసిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి రవీంద్ర చారి గోదావరిఖనిలో నిర్వహించిన కవి సమ్మేళనం లో పాల్గొన్నారు. ఉగాది పండుగ పురస్కరించుకుని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో కవితలు 65 మంది కవులు, కవయిత్రులు పాల్గొనగా ఓదెల మండల కేంద్రానికి చెందిన యువ కవి చిత్రకారులు, బ్రహ్మాండ్లపల్లి రవీంద్ర చారి " నా తెలంగాణ " కవిత చదివి వినిపించగా రవీంద్ర చారి బహుమతి పొందగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేతుల మీదుగా షీల్డ్ అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## తాడికల్ లో ఘనంగా పోచమ్మ బోనాలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలోని ఎస్సి కాలనీవాసులు ఘనంగా పోచమ్మ బోనాలను మహిళలు పెద్ద ఎత్తున బోనమెత్తుకుని డప్పుచప్పుళ్ళు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్ళి పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా తాడికల్ ఎస్సి కాలనీ వాసులు మాట్లాడుతూ.... ప్రతి నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా పోచమ్మ బోనాలు చేస్తున్నట్లు గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లంగా ఉండాలని, పోచమ్మ తల్లికి బోనం నైవేద్యం సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కాలనీ వాసులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని ఆలయ వేద పండితులు డింగరి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు, ఎలుబాక ఫణిశర్మ, నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు ఆకుల రాజేందర్, ఆకుల మహేందర్, మాగంటి భాస్కర్, ముదాం తిరుపతి, మధు, మోహన్, శ్రీకాంత్, రవి, ఆకుల తిరుపతి, అశోక్, ఐలేష్, రామన్న, రమేష్, జవాజీ సురేష్, ధరణి మధుకర్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

మర్రిగూడ, మార్చి 22 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మర్రిగూడ, చుట్టుపక్కల గ్రామాల్లో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. శోభకృత్ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి ఇళ్ల గుమ్మాలకు మామిడి తోరణాలను అలంకరించారు. కొత్త దుస్తులను ధరించారు. ఆలయాల్లో చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఉగాది పర వ్వదినం సందర్బంగా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. నూతన తెలుగు సంవత్సరంలో అన్ని శుభాలు కలగాలని, విజయాలు సాధించాలని భగవంతున్ని ప్రార్ధించారు. ఆలయ అర్చకులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడిని సేవించారు. ఉగాది ప్రాధాన్యతను వివరించారు. ఎరుగండ్లపల్లి, అజిలాపురం, వెంకేపల్లి, శివన్నగూడెం, తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి తదితర గ్రామాల్లో ఉగాది పర్వదిన వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సంవత్సరం వర్షాలు, పంటలు, వ్యాపారాలు, రాజకీయ పరిణామాలు, పార్టీల భవిష్యత్ ఎలా ఉండనుందో వేదపండితులు పంచాంగ శ్రవణంలో తెలియజేశారు. రాశి ఫలాలు, ఆదాయ వ్యయాలను వివరించారు. తీర్ధప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## శ్రీశ్రీశ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం

కేతేపల్లి, మార్చి 22, ప్రభాతవార్త :



ఈరోజు మన ఇనుపముల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం వేణు శాస్త్రి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కానుగు యాదగిరి గౌడ్, సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి ధర్మకర్తలు పాశం లలిత, ప్రభాకర్‌రెడ్డి, బత్తుల సత్యనారాయణరెడ్డి, గ్రామ పెద్దలు బత్తులు సంజీవరెడ్డి, బత్తుల నరసింహారెడ్డి,జాల అంజిరెడ్డి, బత్తుల శేఖర్‌రెడ్డి, గడ్డం మహేందర్‌రెడ్డి, చిట్యాల శ్రీనివాస్‌రెడ్డి, శేషగోని రామయ్యగౌడ్, గడ్డం మహేష్‌రెడ్డి, కొత్త విశ్వనాథం, గార్లపాటి రవీందర్‌రెడ్డి, కానుగు బాలుగౌడ్, తండు నరేష్‌గౌడ్, బుడిగే అనిల్‌గౌడ్, అజయ్ సైదులు గ్రామ పెద్దలు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

### ...ఎంపిటిసి అనిత శ్రీశైలం

చింతపల్లి, 22మార్చి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని కుర్మపల్లి ఎంపిటిసి ఎరిగిశెట్టి అనిత శ్రీశైలం అన్నారు. ఎటువంటి ముందస్తు నోటీస్ ఇవ్వకుండా , కుటుంబ సభ్యులకు సమాచారం లేకుండా పోలీసులు అరెస్టు చేయడం సరికాదని , వెంటనే మల్లన్నను విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్నకు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకం తోడుగా ఉందని, మీడియా స్వేఛ్చను నాశనం చేసే ఈ రాష్ట్ర ప్రభుత్వం దిగిపోయే రోజులు దగ్గర పడ్డాయని ఆమె హెచ్చరించారు.

## చండూరు హాస్పిటల్ ప్రారంభం

చండూరు,22మార్చి,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటి కేంద్రంలో బస్‌స్టాప్ దగ్గర చండూరు హాస్పిటల్‌ను బుధవారం నూతనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న పాల్గొని హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్,చండూరు సిఐ. అశోక్‌రెడ్డి, ఎస్ఐ నవీన్‌కుమార్,కౌన్సిలర్ కోడి వెంకన్న, కోఆప్షన్ ముజాహిద్, కారింగ్ రామ్మూర్తి, కల్లెట్ల మారయ్య, తేలుకుంట్ల జానయ్య, ఎండి. హైమద్, ఐతరాజు మల్లేష్, వహీద్, పున్న సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

నల్లగొండ టౌన్, మార్చి 22 ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. శోభకృత్ నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్య నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర అర్చక సంఘం అధ్యక్షుడు వాసుదేవశర్మచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. వేద పండితులు, కవులు, గాయకులు, కళాకారులు, యోగా స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకులను ఘనంగా సన్మానించి ఉగాది పురస్కారాలు అందజేశారు. శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరూ ఎటువంటి ఈతి భాదలు లేకుండా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమె ల్యే భూపారెడ్డి భగవంతుడిని ప్రార్దించారు. నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ది కార్యక్రమాలను కవులు, రచయితలు, కళాకారులు, మేధావులు చర్చించుకుని ప్రజలకు మంచి సందేశాన్ని పంపించాలని కోరారు. ఈ సందర్బంగా నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజకుమారిని ఉగాది పురస్కారంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కనగల్ ఎంపిపి కరీంపాషా, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, చీర పంకజ్ యాదవ్, కటికం సత్తయ్యగౌడ్, బొర్ర సుధాకర్, బక్క పిచ్చయ్య, ఫరీదుద్దీన్, అభిమన్యు శ్రీనివాస్, భోనగిరి దేవేందర్, కార్యదర్శి సంధినేని జనార్ధన్‌రావు, అయితగోని యాదయ్య, దేప వెంకట్‌రెడ్డి, యామా కవిత దయాకర్, ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, ఊట్కూరు వెంకట్‌రెడ్డి, చకిలం వేణుగోపాలరావు, గంట్ల అనంతరెడ్డి, సూర మహేష్, గంజి రాజేందర్, రావుల శ్రీనివాసరెడ్డి, ఎఆర్ చక్రవర్తి, తలారి యాదగిరి, పొనుగోటి జనార్ధన్‌రావు, బడుపుల శంకర్, కందుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న నిర్బంధం అక్రమం

నల్లగొండ టౌన్, మార్చి 22 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం యొక్క దుర్మార్గాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజల ముందు ఉంచుతున్న తీన్మార్ మల్లన్న, సుదర్శన్‌గౌడ్‌ల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరు సాగర్, టిపివైఎస్ జల్లా అధ్యక్షుడు మానుపాటి భిక్షం, టిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు కొండేటి మురళి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పెద్ద గడియారం చౌరస్తాలో ప్రశ్నించే గొంతుకల అరెస్టును నిరసిస్తూ విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుండి తెరాస ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలే టార్గెట్‌గా లాఠీలను, నిర్బంధాలను ప్రయోగిస్తుందన్నారు. మందకృష్ణ మాదిగ, కోదండరాం, విమలక్క, డాక్టర్ చెరుకు సుధాకర్, వంటి ప్రజా గొంతుకల ఇండ్లనూ దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చట్టం కెసిఆర్ చుట్టంగా మారిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ దాడులు, నిర్బంధాలతో తన నిరంకుశ అధికారాన్ని పదిలపర్చుకోవడానికి అనేక కుట్రలకు తెరలేపుతుందన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చేసన తప్పును ఎత్తిచూపడం, తీన్మార్ మల్లన్న నిరుద్యోగుల పక్షాన నిలబడడం ప్రభుత్వానికి గిట్ట లేదన్నారు. ముఖ్య మంత్రి కెసిఆర్ సహనాన్ని కోల్పోయి నిరంకుశంగా వ్యవహరి స్తున్నారన్నారు. ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గాలను మాను కోవాలన్నారు. తక్షణమే తీన్మార్ మల్లన్నను, వారి సిబ్బందిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా కార్యదర్శి చారి, సంపత్, కత్తుల చందన్, ఉదయ్, సాయి, శ్రీకాంత్, సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శుభకృత్ నామ ఉగాది వేడుకలు

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా శనివారం శోభకృత్ నామ సంవత్సర వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మట్టి కుండల్లో ఉగాది పచ్చడిని తయారు చేసి పంపిణీ చేశారు. పంచాంగ పఠనం గావించారు. చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల సందర్బంగా ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ శోభకృత్ నామ సం.ర పంచాగ పఠనం గావించి, ఉగాది పచ్చడి వితరణ గావించారు. వేడుకల్లో వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు –సంధ్య దంపడులు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, గ్రంధాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, ఆలయ మాజీ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు మునుకుంట్ల సత్యనారాయణ, ఉప్పల కుసుమ కృష్ణగుప్తా, జక్కర్తి శేఖర్, పస్తం గంగరాములు, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, తాడూరి పరమేష్, మంచికంటి భాస్కర్‌గుప్తా, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, కొసనం రాంరెడ్డి, కాసుల వెంకన్న, నల్ల పర్వతాలు, మొగుదాల రమేష్‌గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్, బొమ్మిరెడ్డి వెంకట రెడ్డి, పల్సం రాములు, కుక్కల నర్సింహా, ఊడుగు రమేష్, దాడి సురేందర్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, చింతల తిరుమల్‌రెడ్డి, బడుగు బాలరాజు, పోలోజు రాజు, గంగాపురం హరిశంకర్, పగడాల శ్రీని వాస్, ఉప్పల కేధారీనాథ్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, శివచారి తదితరులున్నారు.

## మంచి ఫలితాల కోసం భగవంతుని నిత్యం ప్రార్ధించాలి

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త

నూతన గ్రహ గతివిధులను శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో మనకు అనుకూలంగా మార్చుకోడానికి ప్రతిఒక్కరూ నిత్యభగవతారాధన మరియు మంచి నడవడికతో సమాజంలో మెలగాలని యల్లారెడ్డిగూడెం గ్రామ పురోహితులు శంకర్ శర్మ తెలిపారు. బుధవారం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్‌ల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో పంచాంగ శ్రవణం నిర్వహించి రాశుల ప్రకారం ఫలితాలను తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వరికుప్పల యాదగిరి, దండు లక్ష్మి శంకర్, గ్రామ పెద్దలు బోయపల్లి లింగయ్య, చిక్కుల రమేశ్, ఆంజనేయస్వామి మాలాధరులు, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.



# భారతావని సమగ్ర, వికాసానికి ఆర్ఎస్ఎస్ కృషి: ఉమేష్ త్రివేది

చిట్యాల రూరల్, మార్చి 22 ప్రభాతవార్త

భారతావని సమగ్రత, వికాసం కోసం ఆర్ఎస్ఎస్ నిరంతరం కృషి చేస్తుందని, హిందుత్వం భారతదేశానికి ఆత్మ వంటిదని, ప్రపంచమంతా సుఖంగా ఉండాలని కోరుకోవడం దాని గొప్పతనమని ప్రముఖ వక్త, తెలంగాణ సంస్కృత భారత కార్యకారిణి సభ్యులు ఉమేష్ త్రివేది అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) సావర్కర్ శాఖ ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సర యుగాది ఉత్సవాన్ని ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ్ బలీరాం హెడ్గేవార్ జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు రామలింగేశ్వరస్వామి ఉత్సవ కమిటీ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్‌తో పాటు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై డాక్టర్‌జీ చిత్రపటానికి పూలమాల వేసి ఆద్య సరిసంఘ చాలక్ ప్రణామ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని బలహీనపరిచేందుకు ఆంగ్లేయులు కుట్రపన్నగా హెడ్గేవార్ ఆర్ఎస్ఎస్‌ను స్థాపించి జాతిని జాగృతిపరిచారని తెలిపారు. ప్రపంచంలో అతి పురాతనమైన, ప్రకృతి ఆరాధనమైనది హిందూ ధర్మం అన్నారు. ఈ నూతన సంవత్సరంలో హిందూ సమాజం విశ్వమానవాళితో పాటు భూమిపై ఉన్న




జీవులన్నీ సుఖంగా జీవించాలని ఆకాంక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నార్కెట్‌పల్లి ఖండ కార్యవాహ నార్సింగ్ రాజు, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గరిషె శేఖర్, స్వయం సేవకులు పానుగుళ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

చిట్యాల రూరల్, మార్చి 22 ప్రభాతవార్త

దేశ రాజకీయాల్లో భారత్ జోడో యాత్ర గుణాత్మక మార్పులు తీసుకువస్తుందని దీంతో కేంద్రం, రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని టిపిసిసి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ గ్రామ నూతన కార్యాలయాలన్ని ఆయన పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీలు నెరవేర్చడంతో విఫలమైన బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, వార్డు సభ్యులు మామిడి నగేష్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు బోయపల్లి స్వామి,



లక్ష్మయ్య, నందిపాటి మహేష్, మెట్టు అశోక్, మైనయ్య, ఇద్దయ్య, శిరస్సు ముత్యాలు, కొత్త నాగరాజు, మామిడి ప్రశాంత్, బోయ లింగస్వామి, మధు, శ్రావణ్, ఉమర్, సురేష్, నరేష్; చందు, షరీఫ్, సాయిరాం, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శుభకృత్ నామ ఉగాది వేడుకలు

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా శనివారం శోభకృత్ నామ సంవత్సర వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మట్టి కుండల్లో ఉగాది పచ్చడిని తయారు చేసి పంపిణీ చేశారు. పంచాంగ పఠనం గావించారు. చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ శోభకృత్ నామ సం.ర పంచాగ పఠనం గావించి, ఉగాది పచ్చడి వితరణ గావించారు. వేడుకల్లో వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు -సంధ్య దంపదులు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, ఆలయ మాజీ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు మునుకుంట్ల సత్యనారాయణ, ఉప్పల కుసుమ కృష్ణగుప్తా, జక్కర్తి శేఖర్, పస్తం గంగరాములు, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, తాడూరి పరమేష్, మంచికంటి భాస్కర్‌గుప్తా, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, కొనసం రాంరెడ్డి, కాసుల వెంకన్న, నల్ల పర్వతాలు, మొగుదాల రమేష్‌గౌడ్, కామిశెట్టి చంద్రశేఖర్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, పల్సం రాములు, కుక్కల నర్సింహ, ఊడుగు రమేష్, దాడి సురేందర్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, చింతల



తిరుమల్‌రెడ్డి, బడుగు బాలరాజు, పోలోజు రాజు, గంగాపురం హరిశంకర్, పగడాల శ్రీనివాస్, ఉప్పల కేధారీనాథ్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, శివవారి తదితరులున్నారు.

# శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో ఉగాది వేడుకలు

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శివభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శోభకృత్ నామ తెలుగు ఉగాది వేడుకలను బుధవారం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంజి నర్సింహులు పంచాంగ శ్రావణం గావించారు. ప్రత్యేకంగా తయారు చేసిన ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. శివభక్త మార్కండేయ స్వామి ఆలయ కమిటీ, పద్మశాలి యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆలయ అధ్యక్షులు గోశిక నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక బావనారుషి, ప్రతినిధులు బడుగు బలరాములు, గోశిక అంజయ్య, బడుగు శ్రీరాములు, గుర్రం వెంకటేశం, వనం ధనుంజయ్య, గంజి వెంకటేశం, బడుగు సుజాత నర్సింహులు, వనం హరిక్రిష్ణ, సుంచు రాజు, గోశిక పూర్ణచందర్, రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, అప్పం జనార్ధన్, నోముల లలిత రఘునాథ్, బావనారుషి కళానికేతన్ అధ్యక్షులు



గజం మారయ్య, పోలోజు రాజు, బడుగు బాలరాజు, బడుగు సావిత్రి, కోటం వినోద, దోర్నాల శంకరయ్య తదితరులున్నారు. అదే విధంగా శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో ఉగాది వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో గౌడ యువజన సంఘం నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులున్నారు.

# సత్తయ్య మృతికి ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

చిట్యాల రూరల్, మార్చి 22 ప్రభాతవార్త



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన ఆరూరి సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. బాధిత కుటుంబానికి పరామర్శ: వెలిమినేడు గ్రామానికి చెందిన బైకాని అశోక్ ప్రమాదవశాత్తు ఇటీవల మరణించడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాచకొండ కిష్టయ్య, కొలను వెంకటేష్‌గౌడ్, ఎఎంసి డైరెక్టర్ చింతకింది వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆరూరి శ్రీశైలం, మాజీ అధ్యక్షుడు బొంతల రామకృష్ణారెడ్డి, నాయకులు బైకాని నాగరాజు తదితరులు ఉన్నారు.

# సత్తయ్య మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి

చిట్యాల రూరల్, మార్చి 22 ప్రభాతవార్త



మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు ఆరూరి సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహులు బుధవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వారి వెంట ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు టేకుల అంజిరెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ కొంపెల్లి వెంకట్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు చీమల వీరేశం, గుండ్రాంపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, నాయకులు పందిరి సతీష్; యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని లక్కారంలోని 7వ వార్డులోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం శుభకృత్ నామ సం.ర ఉగాది పర్వదిన వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, పంచాంగ పఠనం గావించారు. అనంతరం హుండీ లెక్కింపు నిర్వహించారు. కార్యరకమంలో ఆలయ గౌరవ సలహాదారులు పాశం సంజయ్‌బాబు, పాశం రఘుపతి, లందగిరి బీమయ్య, లందగిరి వెంకటేశం, కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, మాజీ సర్పంచ్ కానుగు యాదమ్మ బాలరాజు, నాయకుల ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుకుంట్ల మల్లేశం, కానుగు శేకర్, కుడుముల బస్వారెడ్డి, పాశం కృష్ణ, మన్నెం శంకర్, సతీస్, నరేష్, కృష్ణ, గోపనబోయిన మహేష్, సుధాకర్, విష్ణు, సుమన్, అరుణ్‌కుమార్, సాయికుమార్, ప్రవీణ్, కార్తీక్‌రెడ్డి, బత్తుల సత్తయ్య, అంజయ్య, నరేష్, లింగస్వామి తదితరులున్నారు.

## విద్యుత్ షాక్తో రైతు మృత్యువాత

మిర్యాలగూడ క్రైం, మార్చి 22 ప్రభాతవార్త

తన పంట పొలానికి సమీపంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ కరెంట్ సప్లయ్ నిలిపివేసేందుకు ప్రయత్నించిన ఓ రైతు విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామానికి చెందిన గుడిపాటి నాగయ్య(43)కు మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని రామన్నపేట గ్రామ శివారులో వ్యవసాయ భూమి ఉంది. కాగా పొలం పనులకు వచ్చిన నాగయ్య ఇక్కడి ట్రాన్స్‌ఫార్మర్ కరెంట్ సప్లయ్‌ని బంద్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ నరసింహులు సిబ్బందితో కలిసి



సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరసింహులు తెలిపారు.

## సిపిఐ సీనియర్ నాయకురాలు మృతి

చిలుకూరు, మార్చి 22 ప్రభాతవార్త ;



మండలంలోని జెర్రిపోతుల గూడెం సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శి కాంపాటి వెంకటయ్య తల్లిగారైన సిపిఐ సీనియర్ నాయయకురాలు కాంపాటి హన్మంతమ్మ ఆనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ భౌతికగాయాని సందర్శించి నివాళులర్పివంచారు. హన్మంతమ్మ మృతి సిపిఐ పార్టికితీరనిలోటని ఆమె చెసిన సేవలను కొనియాడారు. మృతురాలి కుటంభసభ్యులను సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సంధ్యాల రామిరెడ్డి, కాంపాటి వెంకటయ్య, రెమిడాల రాజు, మొక్క రమేష్,మోదుగు రంగారెడ్డిలున్నారు.

## యువత సమాజసేవలో కీలక పాత్ర పోషించాలి: హమీద్

మిర్యాలగూడ రూరల్, మార్చి 22 ప్రభాతవార్త


మిర్యాలగూడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ నర్రా ముకేష్‌చౌదరి యువతకు మార్గదర్శిగా నిలిచారని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు. పవిత్ర రంజాన్‌మాసంలో 10మంది ముస్లీం కుటుంబాలకు సేమియా కిట్లు పంపిణీ చేసేందుకు అయన ముందుకు రావడం అభినందనీయమన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముకేష్‌చౌదరి ఆర్థిక సహకారంతో అందజేసిన కిట్లను హమీద్‌షేక్ పంపిణీ చేశారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లీం



సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించాలన్నారు. యువత సమాజసేవలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో మసూద్, సర్దార్, జానీపాషా తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణమ్మకు ఘన నివాళి: ఎమ్మెల్యే

అలగడప(మిర్యాలగూడరూరల్), మార్చి 22 ప్రభాతవార్త



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్ మాతృమూర్తి మట్టపల్లి స్వర్ణమ్మ అనారోగ్యంతో మృతి చెందగా అంతిమసంస్కారాలకు పాల్గొనేందుకు స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అమె మృతదేహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమె కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అంతిమ సంస్కారాలు పూర్తి చేసేంత వరకు అక్కడే ఉన్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ,ఎంపిటిసి వెలిశెట్టి వీరవేణి, సర్పంచులు దొండ రామరాజుయాదవ్, భోగబోయిన రాజుయాదవ్, ఎలగాని సుజాతరమణ, రైతుసమితి మండల సమన్వయకర్త గడగోజు ఏడుకొండలు, మాజీ ఎంపిపి డైరెక్టర్ పులి జగదీష్‌బాబు, పూసపాటి రాజయ్య, కారంశెట్టి శ్రీనివాస్, చిలుకల అబ్బులుయాదవ్, ఉపసర్పంచ్ నాగరాజు, సారెడ్డి శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పట్టెం రామచంద్రయ్య, జెట్టి లింగయ్యయాదవ్ తదితరులున్నారు.

## గ్రామాల్లోని మౌళిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం: రాంచందర్‌నాయక్

త్రిపురారం, మార్చి 22 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల సత్వర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా, ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తుందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. మండలంలోని రాజేంద్రనగర్ గ్రామపంచాయతీలో గల బుడ్డితండాలో రూ.10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఎంపిపి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి , సర్పంచ్ గుండ పల్లి సునిత, ఎంపిటిసి రమాదేవిలతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తండాలను, గూడెలను ప్రత్యేక గ్రామపంచాయతీగా చేస్తామన్న హామీ మేరకు నూతనంగా ఏర్పాటైన రాజేంద్రనగర్ గ్రామపంచాయతీలో అభివృద్ది పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, ఉపసర్పంచ్ ధర్యానాయక్, అశోక్‌నాయక్, నరేందర్, మోహన్‌లాల్,మౌలాలి, రమేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు

మిర్యాలగూడ అర్బన్, వ22 ప్రభాతవార్త

పట్టణంలోని పద్మశాలి సంఘం స్టీరింగ్ కమిటి సభ్యులు, పట్టణ సభ్యులు కుల బంధువుల సమక్షంలో ఉగాది పర్వదినాన నూతన తెలుగు సంవత్సరాది శోభకృత్ నామ సంవత్సరం సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని వేద బ్రహ్మణులు పేర్కొన్నారు. ఉగాది పండుగ సందర్భంగా పలు దేవాలయాల్లో పంచాంగ పఠనం చేసిన పండితులు శోభకృత్ నామ సంవత్సరంలో అన్నీ శుభాలే జరుగుతాయన్నారు. రాజకీయ నాయకులకు మంచి భవిష్యత్ ఉంటుందని, భారతదేశం ఆర్థికంగా వృద్ధి చెంది మొదటి స్థానంలో ఉంటుందన్నారు. అహార ధాన్యాలు ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తు ందని, ప్రపంచ శాంతితో ముందుకు నడుస్తు ందని వారు అన్నారు. అనంతరం రాశుల వారీగా ఆదాయ వ్యవయాలు రాశిఫలాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో పాండు, సోమయ్య, బిక్షం, రామప్రసాద్, రమేష్, యాదగిరి, వెంకట్రాములు, జనార్ధన్, చిలుకూరి బాలు, శ్యామ్ తదిరతులు పాల్గొన్నారు.

త్రిపురారం: తెలుగు నూతన సంవత్సరాది ఉగాది(శోభకృత్‌నామ) పర్వదిన వేడుకలను బుధవారం మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామున తలంటూ స్నానమాచరించి వివిధ దేవాలయాల్లోకి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అరు రుచులతో కూడిన ఉగాది పచ్చడిని చేసుకొని వ్యాపారస్తులు తమ కార్యకలాపాలు లాభాదాయకంగా జరగాలంటూ పూజలు చేశారు. అనంతరం వేదపండితులతో పంచాగశ్రావణం చేయించి ఈ ఏడాది అంతా శుభాది జరగాలంటూ భగవంతుని ప్రార్థించారు.

## గొర్రెల చోరీకి పాల్పడ్డ గుర్తు తెలియని దుండగులు



బీబీనగర్, మార్చి 22 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన కడెం సత్తయ్యకు చెందిన 30 గొర్రెలను మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు గొర్రెల, మేకల పెంపకం దారుల సంగం మండల అధ్యక్షులు సోం రమేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం పెంపకం దారుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.1.50 లక్షల విలువచేసే గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారన్నారు. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడెం బక్కయ్య, బాలనర్సింహ్, చింతల సుదర్శన్‌రెడ్డి, మైసయ్య, నాగేష్, సత్తయ్య, మల్లయ్య, బాబు తదితరులున్నారు

## ఉచిత రాగి జావ కేంద్రం ప్రారంభం

బీబీనగర్, మార్చి 22 ప్రభాతవార్త

బీబీనగర్ మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బాంబినో కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత రాగి జావా కేంద్రాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడంతో పాటు ఆరోగ్యకమైన రాగి జావా అందించడంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, మండల కో-ఆప్షన్ సభ్యులు



ఎండి.అక్బర్, బాంబినో పరిశ్రమ ప్రతినిధి రఫిక్ తదితరులున్నారు.

# ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

బీబీనగర్, మార్చి 22 (ప్రభాతవార్త)

ఎండ తీవ్రతల దృష్ట్యా వడదెబ్బ తగలకుండా ప్రజలందరూ గతు జాగ్రత్తలు పాటించాలని బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆద్వర్యంలో హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై గూడూరు టోల్‌ప్లాజా ఇరువైపులా చల్లని మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఉగాది పండుగ సందర్భంగా సినీ హీరోయిన్ అనుశ్రీ ప్రతిపాతితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నారయణరెడ్డి మాట్లాడుతూ శరీరంలో నీటి సమతుల్యత కాపాడుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఇందుకోసం నీటి శాతం ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిదన్నారు. వేసవి దృష్ట్యా ప్రయాణికులకు, పాదచారుల దాహార్తి తీర్చేందుకు గూడూరు నారాయణరెడ్డి ఫౌండేషన్ ఆద్వర్యంలో గత కొన్ని ఏండ్లుగా చలివేం ద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రయాణికులు సద్వినియోగపర్చుకోవాలన్నారు.



ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, ఉపాధ్యక్షులు రాజు నాయక్, పటోళ్ల శ్యామ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, కాలభైరవ రాజు, సురేందర్, చిల్కపల్లి రవీందర్, ఎర్ర వెంకటేశం తదితరులున్నారు.

# బొక్క జైపాల్‌రెడ్డి ఆద్వర్యంలో బిఆర్‌ఎస్‌లో చేరికలు

బీబీనగర్, మార్చి 22 (ప్రభాతవార్త)

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు యువత ఆకర్శితులౌతున్నారని రైతు సమితి మండల కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నంపట్ల గ్రామంలోని యువత బుధవారం జైపాల్‌రెడ్డి ఆద్వర్యంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక రశద్ధ చూపడంతోనే అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. చేరిన వారిలో నిరుడు మహేష్, నిరుడు శివకుమార్, చరణ్ నాని, వివేక్, తరుణ్, శివ, సురేందర్, యాదగిరి, లక్ష్మయ్య, మధు, జగదీష్‌లు ఉండగా, కార్యక్రమంలో మాజీ సర్పంచు పర్వతం కృష్ణ, బిఆర్‌ఎస్ గ్రామశాఖ



అధ్యక్షులు పర్వతం శ్రీశైలం, బిసి మండల అధ్యక్షులు కసగోని ఆంజనేయులుగౌడ్, పర్వతం పెద్ద శ్రీశైలం, పర్వతం రంజిత్‌కుమార్ తదితరులున్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

బీబీనగర్, మార్చి 22 (ప్రభాతవార్త)

బీబీనగర్ మండల వ్యాప్తంగా బుధవారం శుభకృత్ నామ ఉగాది వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. పంచాగ శ్రావణం, ఉగాది పచ్చడి వితరణ చేపట్టారు. రాయరావుపేట గ్రామంలోని భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పర్వదిన వేడుకల సందర్భంగా ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రావణం నిర్వహించారు. ఉగాది శోభకృత్ నాగము తెలుగు సం.ర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సమృద్దిగా వర్షాలు కురియాలని, పాడి పంటలతో పసిడి కాంతులతో వెలుగొందాలన్నారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్‌ఎస్ సంక్షేమ పథకాలు మరిన్ని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు బొర్ర సంతోష రమేష్, ఉప సర్పంచు నాశబోయిన శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ బండారి రాందాస్, కోట్ల వెంటేష్ తదితరులున్నారు. అదే విధంగా బీబీనగర్‌లోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉగాది వేడుకల్లో ఎంపిపి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్





అలీ, పాలకవర్గం, ఆలయ ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మేళ్ళచెరువులో కన్నుల పండువగా పంచాంగ శ్రవణం

## -ప్రతి ఒక్కరు దైవభక్తితో జీవించాలి

మేళ్ళచెరువు మార్చి 22 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీసంతాన సోమేశ్వరస్వామివారి ఆలయంలో, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బుధవారం శ్రీశోభాకృత్ నామ నూతన సంవత్సర ఉగాది పంచాంగశ్రవణం కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. పంచాంగశ్రవణంలోకొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ మాట్లాడుతూ శోభాకృత్‌నామ సంవత్సరంలో ప్రతి ఒక్కరు దైవభక్తితో జీవించాలని, దైవ నామస్మరణతో దైవ అనుగ్రహం లభిస్తుందని అన్నారు. శ్రీశోభాకృత్ నూతన సంవత్స రంలో అందరికీ శుభాలు కలుగుతాయని, 9మంది నవనాయకులలో 8 మ ంది శుభంవైపు ఉన్నారని, 21 మంది ఉపనాయకులలో 18 మంది శుభంవైపు ఉన్నారని, పాడిపంటలు పుష్కలంగా ఉంటాయని, ప్రజలకు మేలు చేసేవిధంగా ప్రభుత్వాలు పని చేస్తాయని అన్నారు. ద్వాదశ రాశుల ఫలితాలను సుదీర్ఘంగా వివరిం చారు. దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలన్నారు. ఉగాది సందర్భంగా స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాలు భక్తులతో కిక్కిరిసాయి.



అభిషేకములు, కుంకుమార్చనలు, భజనలు, గుడిసేవలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి సరస్వతి, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, చంద్రశేఖర్‌శర్మ, రామకృష్ణశర్మ, సురేంద్రశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజ లు పాల్గొన్నారు.

# జగ్గుతండాలో వైభవంగా ప్రభల ఉత్సవం

మేళ్ళచెరువు మార్చి 22 (ప్రభాతవార్త)



మండలంలోని జగ్గుతండాలో బుధవారం లైటింగ్ ప్రభలను, సాంస్కృతిక కార్యక్రమాలను పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ప్రభల ఉత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ దైవ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో , ఐకమత్యంగా జరుపుకోవాలని కోరారు. తండాలోని గిరిజనులంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, బాణోతు బాబునాయక్‌తోపాటు భారీ సంఖ్యలో గిరిజన కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# శోభాకృత్‌నామ సంవత్సర ఉగాది నూతన సంవత్సరం మహోత్సవం

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 22 (ప్రభాతవార్త)



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీశోభాకృత్ నామసంవత్సర ఉగాది నూతన సంవత్సర సందర్భంగా శ్రీ ఆలక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో పంచాంగ శ్రవణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ స్థానాచార్యులు ముడుంబై శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి లక్ష్మణరావు, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ షేక్ సలీమారంజాన్, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, మంత్రిప్రగడ వెంకటేశ్వర్‌రావు, యరగాని రామస్వామిగౌడ్, మాడుగుల కనకయ్య, యరగాని గోపాలం, యరగాని పూర్ణ, కొత్త ప్రవీణ్‌కుమార్‌గుప్త, మాడుగుల చినమల్లయ్య, కళ్యాణ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను భక్తుల సమక్షంలో విడుదల చేశారు. సాయంకాలంవిశ్వక్సే నారాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, పంచాంగశ్రవణం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని ఉపేందర్, యరగాని రమేష్, గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు. భక్తులు, భక్తురాళ్ల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

మఠంపల్లి మార్చి 22 (ప్రభాతవార్త)

మండలవ్యాప్తంగా ఉగాది వేడుక లను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉగాదిపర్వదినం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో మట్టపల్లికి చేరుకొని స్వామివారిని



దర్శించుకొని ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణం కార్య క్రమాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని కనకదుర్గ దేవాలయం, వేణుగోపాలస్వామి ఆలయాలలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని అర్చకులు సోమయాజుల సూర్యనారాయణమూర్తి శాస్త్రోక్తంగా నిర్వహించి రాశి ఫలాలను భక్తులకు చదివి వినిపించారు. అనంతరం ఉగాది పచ్చడి ప్రసాదాల వితరణ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమాలలో మట్టపల్లి ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, గుర్రం మాట్టారెడ్డి, మోహన్‌రెడ్డి, వల్లపుదాసు మహేష్, శ్రీకృష్ణచారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఉగాది వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలంలో శోభకృత్ నామ సంవత్సరం ఉగాది పండుగ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక హనుమాన్ ఆలయాల్లో అర్చకులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఉగాది పండుగ సందర్భంగా బండపలిల శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి, మల్యాల వెంకటేశ్వరస్వామి, చందుర్తి సాయిబాబా, హనుమాన్ ఆలయం, లింగంపేట, కట్టలింగంపేట గ్రామాల్లో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాలు, సనుగుల గ్రామంలో శ్రీగోవిందరాజుల స్వామివారి ఆలయం, మూడపల్లి గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయం, నర్సింగాపూర్ గ్రామంలో శ్రీమోహినికుంట మల్లికార్జునస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి. బండపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయంలో అర్చకులు వేణుమాధవ్ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. మిగతా గ్రామాల్లో కూడా అర్చకులు పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఈ



కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు న్యాత విజయ జార్జి, సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, లింగంపల్లి సత్తయ్య, నేతికుంట జలపతి, మ్యాకల పర్శరాములు, చిలుక అంజిబాబు, లక్ష్మీనారాయణ, దుమ్ము అంజయ్య, ఎంపిటిసిలు నాయకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయాల్లో ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

# రాజకీయ రంగంలో సేవా పురస్కారం అందుకున్న పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రాజకీయ రంగంలో రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్ సేవా పురస్కారం అందుకున్నారు. ఓదెల మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో అఖిల భారత యాదవ సంఘం పెద్దపల్లి జిల్లా వారి సౌజన్యంతో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపలి లక్ష్మి ఎల్లయ్యకు రాజకీయ రంగం సేవా పురస్కారంతో సన్మానించారు. ఈ సందర్భంగా పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రామగుండం ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు చేరకూరాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగను ఇంటిల్లిపాది ఆనందోత్సహాలతో జరుపుకోవాలని కోరారు. ఈ పురస్కారం



ఇచ్చిన యాదవ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, ఓదెల దేవస్థానం చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్, ఓదెల మండలం జడ్పిటిసి గంట రాములు యాదవ్, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, యాదవ సంఘ పెద్దలు, యాదవ సంఘ కులబాంధవులు తదితరులున్నారు.

# మక్కాన్‌సింగ్‌ను రామగుండం ఎమ్మెల్యేగా గెలిపించండి

## కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను రామగుండం ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం కల్పించి గెలిపించాలని మక్కాన్‌సింగ్ సతీమణి, కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ కోరారు. గడపగడపకు తిరుగుతూ బుధవారం ఆమె ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండి ఎన్నో ఆందోళనలు, పోరాటాలు చేశారని అన్నారు. ఒక్కసారి రామగుండం ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి గెలిపిస్తే



రామగుండంను అభివృద్ధి పథంలో ముందుంచుతాడని, ప్రజల సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు.

# భాజాపా కార్యాలయంలో ఉగాది వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలోని భాజాపా కార్యలయంలో బుధవారం వైభవంగా ఉగాది వేడుకలను నిర్వహించారు. తిగుల్ల శ్రీకాంతశర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం వినిపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ శోభాకృత్ నామ ఉగాది నూతన సంవత్సరంతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం అభివృద్ధిపథంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, ఎంపీపీ బండ మల్లేష్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి గోపు బాలరాజు, జిల్లా దళిత, కిసాన్ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, కోల కృష్ణస్వామి, బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శేఖర్, రూరల్ బిజెపి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, బిజెపి నాయకులు అంజిబాబు, పిన్నింటి హన్మాండ్లు, గుడిసె మనోజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేవుని తండాలో భూ తగాదాలతో దాడి

**చందుర్తి, ప్రభాతవార్త**

చందుర్తి మండలం దేవుని తండా గ్రామానికి చెందిన గుగులోతు శేఖర్, భూక్య లక్ష్మణ్, భూక్య సంతోష్‌పై దాడిచేసిన అజ్మీరా రవి, రాజేందర్, జలంధర్‌లపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ రమేష్ తెలిపారు. ఇదే తండాకు చెందిన గిరిజనులు దాడిచేసినట్లు బాధితులు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. గిరిజన తండాలో అటవీభూములను చదును చేస్తున్న విషయంలో గొడవ జరిగినట్లు తెలిసింది. గత కొద్ది రోజుల క్రితం అటవీశాఖ భూములను సాగు చేస్తుండగా ఇదే తండాలో ఒక ట్రాక్టర్‌ను అటవీశాఖ అధికారులు సీజ్ చేశారు. ఈ వ్యవహారంలో గొడవ జరిగింది. ఈ సంఘటనపై ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా ఉగాది వేడుకలు

**రుద్రంగి, ప్రభాతవార్త :**



రుద్రంగి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఉగాది పర్వదిన వేడుకలను ఆయా గ్రామాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఆలయాలలో పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయగా పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ గంగం స్వరూపారాణి మహేష్, జడ్పీటీసీ గట్ల మీనయ్యతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండి పాడిపంట బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా తిరుపతి

**రుద్రంగి, ప్రభాతవార్త :**



రుద్రంగి శ్రీలక్ష్మీనరసింహస్వామి మున్నూరుకాపు సంఘం అధ్యక్షులుగా రుద్రంగి గ్రామానికి చెందిన నాయకుడు, డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తమ సంఘానికి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరుకాపుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బలగం లఘుచిత్రం షూటింగ్ ప్రారంభం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



నిరీక్షణ యాక్టింగ్ స్కూల్ నిర్మాణంలో గోదావరిఖని మార్కండేయకాలనీలో బుధవారం బలగం లఘుచిత్రం షూటింగ్ ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా లఘు చిత్ర దర్శకుడు చంద్రపాల్ మాట్లాడుతూ రాజకీయ అవగాహన ప్రధాన అంశంగా ఈ లఘు చిత్రం నిర్మించబడుతోందని తెలిపారు. ఈ చిత్రంలో నటులుగా జె.సత్యనారాయణ, రాజేశం, సిరిపురం శ్రీనివాస్, మేకప్, అసిస్టెంట్ డైరెక్టర్‌గా తప్పబత్తిని అంజయ్య వ్యవహరిస్తున్నారని తెలిపారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకొని వచ్చే వారంలో విడుదల చేస్తామని తెలిపారు.

# మంత్రి కార్యాలయంలో వైభవంగా ఉగాది వేడుకలు

తిరుమలగిరి/ సూర్యాపేట ప్రభాతవార్త

ఫోటో టిఎంజి 03 మంత్రిని ఆశీర్వదిస్తున్న వేద పండితులు 04 శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్, అదనపు కలెక్టర్ 05 శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీసూర్యాపేట శాసన సభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. వేద పండితులు మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి వేద ఆశీర్వచనం అందజేశారు. శోభకృత్ నామ సంవత్సరం ఉగాది రోజున తెలుగు తనం ఉట్టిపడేలా వస్త్రాలు ధరించిన మంత్రి క్యాంపు కార్యాలయంలో కలియ తిరుగుతూ బిఆర్ఎస్ నేతలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు పంచాంగ శ్రావణాన్ని వినిపించి మకర రాశికి చెందిన మంత్రికి అంతా జయమే కలుగుతుందని ముచ్చటగా మూడోసారి గెలవడం ఖాయమన్నారు. అనంతరం మంత్రి స్వయంగా



ఉగాది పచ్చడ తయారు చేసి జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శోభకృత్ నామ సంవత్సరంలో అందరికి శుభం కలగాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఎన్నో అపోహలు అనుమానాల మధ్య పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామన్నారు. తెలంగాణ జాతి అంటే ఒకటేనని ఇందులో ప్రతి ఒకరు సంతోషంగా ఉండాలన్నారు. నూతన తెలుగు సంవత్సరం సందర్భంగా పోలీసు, రెవెన్యూ, పంచాయితీ, వైద్య శాఖలకు చెందిన అధికారులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో సీతారాముల నవరాత్రి ఉత్సవాలు

తిరుమలగిరి 22 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సీతారాముల నవరాత్రి ఉత్సవాలను ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు సీతారాముల విగ్రహాలకు పూజలు నిర్వహించి శ్రీరామ నవమి రోజు సీతారాములకు కల్యాణం నిర్వహిస్తామని యాదవ సంఘం మండల అధ్యక్షులు పయ్యాంల వెంకన్న తెలిపారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే పూజ కార్యక్రమంలో మున్సిపాల్టీలోని ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని సీతారాముల కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం పంచాంగ శ్రావణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, కొండయ్య, లింగయ్య, రమేష్, మల్లయ్య, సాంబయ్య, వీరేష్, యాదవ సంఘం సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి మంచి తరుణం

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త



శ్రీ శోభకృత్ నామ సంవత్సరం నార్కట్‌పల్లి గ్రామానికి మంచి ఫలితాలనుఅ ందజేయనున్నది కాబట్టి గ్రామ పెద్దలు అధికారులు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు విలువైన సేవలను అందజేయాలని నార్కట్‌పల్లి గ్రామ పురోహితులు గుండెపూడి జానకి రామశర్మ అన్నారు. బుధవారం తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణం కార య్రకమంలో సంవత్సర ఫలితాలను వివరించారు. శోభకృత్ అంటేనే శుభాలను కలిగిస్తూ శోభాయమానంగా విరాజిల్లే సంవత్సరమని, రానున్న సంవత్సరంలో మంచి వర్షాలు ఉన్నందున రైతులకు మేలుకలుగుతందని, గ్రామ పాలకులకు కూడా మంచి అవకాశాలు కలుగుతాయని ఆయన తెలిపారు. అనంతరం వేణుగోపాలస్వామి ఆలయ ప్రధానార్చకులు కారంపూడి సంపత్‌కుమారాచార్యులుతో కలిసి భక్తులకు వేదాశీర్వచనాలు అందజేశారు. భక్తులు అర్చకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, గ్రామ ప్రముఖులు పసునూరి పాండురంగయ్య, దయాకర్, చంద్రశేఖర్, శ్రీశైలం, దోసపాటి రఘు, ప్రసాద్, బండారు రాంబాబు, రంగ శ్రీను, సంపత్, రాధాకిషన్, కందగట్ల శ్రీనివాస్, గర్రె వెంకన్న, యాదగిరి రెడ్డి, చింతపల్లి బయ్యన్న, వాసుదేవ్, పుష్పగిరి, రమేశ్, శ్రీనివాస్, రంగ లక్ష్మీనారాయణ, వెంకన్న, భాస్కర్, వేణు, శ్రీమతి, కృష్ణవేణి, విజయలక్ష్మి, శైలజ, రాజ్యలక్ష్మి సహాయార్చకులు ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతర ం భక్తులకు తీర్థప్రసాద వినియోగం ఏర్పాటు చేశారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త

శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని బుధవారం ఉగాది పండుగ సందర్భంగా నార్కట్‌పల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమిర్త మనోజ్ కుమార్ .ప్రత్యేక పూజాకార్యక్రమాలలో ఎంపిటిసి దుబ్బాక శ్రీధర్ పావని, వార్డు సభ్యులు పుల్లెంల మహేశ్, మండల పార్టీ యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, పట్టణ శాఖ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, బొబ్బలి దేవేందర్, రాగిరి శివశంకర్, జాల రమేశ్ పాల్గొన్నారు.



## ఉగాది ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త



తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి తన స్వగ్రామమైన నార్కట్‌పల్లి మండలం నక్కలపల్లి గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ ఈద మాధవి నర్సింహ్మ, ఎంపిటిసి కనుకు అంజయ్య, వార్డు సభ్యులు భాష పాక ఉమా రవి, గుత్త కరుణాకర్ రెడ్డి, వల్లపు శంకరయ్య పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతకు సన్మానం

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త



నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేసు_త్నారని బిఆర్ఎస్ యువజన మండల ప్రెసిడెంట్ పుల్లెంల వెంకట్ గౌడ్ అన్నారు. బుధవారం ఉగాది పండుగ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరాది పంచాంగ శ్రవణం

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త



హైందవ సాంప్రదాయాను సారం నూతన సంవత్సరాది ఉగాది పండుగను మండలమంతా ఘనంగా నిర్వహించుకున్నారు .ఉగాది పండుగ సందర్భంగా బుధవారం మండలంలోని తిరుమలగిరి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడిని భక్తులకు అందజేశారు. పంచాంగ శ్రవణం చేసి భక్తులకు వారి వారి గ్రహ రాశియొక్క ఫలితాలను వెల్లడించారు. అనంతరం ఆర్చకులను సన్మానించారు. ఉనసర్పంచ్ చెన్నబోయిన నాగేష్ యాదవ్, బోడ శ్రీను, కన్నెబోయిన వెంకన్న, బెల్లి పర్వతాలు, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

తిరుమలగిరి 22 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలతో పాటు మున్సిపాల్టీ కేంద్రంలో శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది తెలుగు కొత్త సంవత్సర వేడుకలను ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడిని సేవించారు. మహిళలు వేకువజామున నిద్ర లేచి తలంటు స్నానం చేసి వారి వారి గృహాలను శుభ్రంగా మామిడి తోరణాలతో అలంకరించి నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు చేశారు. తీపి, వగరు, ఉప్పు, కారం, పులుపు, చేదు కలిగిన ఉగాది పచ్చడిని సేవించి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు అధిక దిగుబడి వచ్చి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం పంచాంగ శ్రావణం నిర్వహించారు. ఈ పంచాంగ శ్రావణంలో ఆయా గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధర్యంలో పంచాంగ శ్రావణం

తిరుమలగిరి 22 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రావణంలో భాగంగా శ్రీరామ నవమి విగ్రహా ప్రతిష్ట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ నవమి వేడుకలు తొమ్మిది రోజుల పాటు నిర్వహిస్తారని ఈ వేడుకలలో మండల, మున్సిపాల్టీ ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, సామ ఆంజనేయులు, గుండ ఈశ్వరయ్య, తునికిపాటి రాంబాబు, సుధాకర్, ఉపేందర్, రమేష్, నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సంఘం కాలసూచిక ఆవిష్కరణ

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలో గల శ్రీ ఉమామహేశ్వర మార్కెండేయ దేవాలయంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం నూతన శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది కాల సూచిక (2023-24) ఆవిష్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు పరికిపండ్ల కరుణాకర్ (కన్నయ్య)ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు కటుకం మధూకర్, గడదాసు నారాయణ, బూర సమ్మయ్య, ఉపాధ్యాక్షులు పడాల రాజయ్య, నల్ల కృష్ణ, పొట్లబత్తిని సదానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల విశ్వేశ్వర్‌రావు, గౌరవ సలహదారులు గాదె వెంకటయ్య, తౌటం శ్యాంసుందర్, గడదాసు శంకరయ్య, బంక వీరయ్య, సహాయ కార్యదర్శులు దాసరి నారాయణ, సంయుక్త కార్యదర్శులు వెంకట రాములు, రమేష్, సామల సదాశివ్, వార్డు ఇంచార్జి అశోక్, జగదీశ్వర్, రాజన్న, శంకర్, దశరథం, రమేష్, వెంకటరమణ, సుధాకర్, రవీందర్, శ్రీకాంత్, రాజేష్, జానకిరామయ్య, రాజన్న, మహిళా మణులు దాసరి నాగరాణి, వేముల శారద, బింగి రమ్యశ్రీ, ప్రేమలత, లక్ష్మి, పద్మశాలీ కులబాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ వర్ధంతి సభ పోస్టర్ల విడుదల

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

భగత్‌సింగ్, రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతి సభలజ జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి పిలుపునిచ్చారు. బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని ఎస్‌సి బాలుర వసతి గృహంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతి సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన



కార్యదర్శి మాట్లాడుతూ మార్చి 23న భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల 92వ వర్ధంతి సందర్భంగా దేశంలో జరుగుతున్న మత విద్వేష, ఉన్మామద దాడులకు వ్యతిరేక పోరాట నినాదంతో వర్ధంతి సభలు జరుపుకోవాలని పిలుపున్చిరు. విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి గోలేటి ప్రదీప్, జిల్లా నాయకులు భారత్, సాయి,శ్రీశైలం, హాస్టల్ కమిటి సభ్యులు అజయ్, శివ,వంశీ, వర ప్రసాద్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవ్ జర్నలిజం డేను విజయవంతం చేద్దాం

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

మీడియా పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ సేవ్ జర్నలిజం డేను జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి సంతప్‌కుమార్‌లు బుధవారం పిలుపునిచ్చారు. మార్చి 23న భగత్‌సింగ్ వర్ధంతిని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యరకమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంలకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ఆందోళన కార్యక్రమంలో జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని కాపు వాడకు చెందిన అర్జున్ అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స చేయించుకొని వచ్చిన నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా అతనికి మంజూరైన 30 వేల రూపాయల చెక్కును బుధవారం కాపు వాడ కౌన్సిలర్ పిరిసింగుల జైచందర్‌తో కలిసి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప లబ్ధిదారునికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని వారు వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న వారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు అందిస్తున్న గొప్ప వరంగా అన్నారు. పేద ప్రజలకు కళ్యాణలక్ష్మి షాది ముబారక్ లాంటి మరెన్నో సేవా కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండి వంశీ, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊరూరా ఉగాది వేడుకలు

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలో బుధవారం తెలుగు నూతన సంవత్సరం శ్రీ శుభకృత నామ ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ప్రజలు వారి వారి ఇండ్లలో ఉగాది పచ్చడి చేసి ఆరగించారు. మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో ఎర్రోజు అనంతచారి పంచాంగ శ్రవణం గావించారు. ఈ సంవత్సరం మొత్తం కాలం ఎలా ఉండనుందో వివరించారు. ఆయా రాశుల వారికి రాశీ ఫలాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన జడ్పీ వైస్ చైర్మన్

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం చౌరస్తాలో శ్రీవాసవి ట్రేడర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకు శ్రీ వాసవి ట్రేడర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాంస శ్రీనివాస్, ఈస్‌గాం సర్పంచ్ మల్లేష్, ఎంపీటిసి కుమార్, వ్యాపారవేత్త పుల్లూరి శ్రీనివాస్, కొల్లేటి శివప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన పీఆర్‌టియూ నాయకులు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



ఉగాది పర్వదినం సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను బుధవారం పీఆర్‌టియూ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టియూ తెలంగాణ రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షుడు కటుకం మధూకర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు పార్వతి రాజేశ్, జిల్లా అధ్యక్షుడు తౌటం శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కోశాధికారి చిలుకూరి రవీందర్, జిల్లా ఉపాధ్యాక్షుడు మాదాసు శ్రీనివాస్, కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి స్వామి, దహెగాం మండల అధ్యక్షుడు మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## ఈస్‌గాం శివమల్లన్న దేవాలయంలో పంచాగ శ్రవణం





కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివ మల్లన్న దేవాలయంలో శోభకృత్ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వేద పండితులు నరహరి శర్మచే పంచాగ శ్రవణం చేశారు. శ్రీ శోభకృత నామ సంవత్సరంలో అందరిలోనూ సుఖసంతోషాలను, ఆయురారోగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. అనంతరం ఈస్‌గాం గ్రామ సర్పంచ్ మల్లేష్ వేద పండితులు నరహరి శర్మను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, ఆలయ ఈఓ గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పచ్చడి పంపిణి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

శుభకృత్ ఉగాది పండుగను పురస్కరించుకొని బీసి సంక్షేమ సంఘం నాయకులు ఉగాది పచ్చడిని పంపిణి చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీసి సంఘం కార్యాలయం ఎదుట ప్రత్యేకంగా తయారు చేసిన ఉగాది పచ్చడిని ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రూప్‌నర్



రమేష్ మాట్లాడుతూ ఉగాది పండుగను ప్రతీ ఒక్కరు సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఉండాలని, పాడి పశు సందప అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యాక్షుడు పురుషోత్తం బాలేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య, జిల్లా కార్యదర్శి మిట్ట తిరుపతి, జిల్లా రైతు సంగం అధ్యక్షుడు వైరాగడే మారుతి పటేల్, ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు సంజయ్ కుమార్, బీసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ సాయి కృష్ణ, ఆరె సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు బిక్కాజీ, ఏఎంసీ వైస్ చైర్మన్ గుకుం ప్రహ్లాద్, మీరు సంఘం జిల్లా నాయకుడు రాపర్తి నరేష్, తేలి సంఘం నాయకుడు మెంగ్రే బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు

రెబ్బెన,ప్రభాతవార్త :



శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో శ్రీ శుభకృత్ నామ సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రెబ్బెన గ్రామంలోని శ్రీ సీతారాంజనేయ దేవస్థానంలో రెబ్బెన మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉగాది ప్చడిని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉగాది పర్వదిన సందర్భంగా పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

<u>నకిరేకల్, మార్చి 22, ప్రభాతవార్త :</u>
నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలో గల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మరియు షిరిడి సాయి బాబా దేవాలయంలో ఉగాది పర్వదినం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శోభకృత్ నామ సంవత్సర పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికి తెలుగు సంవత్సరాది ఉగాది శ్రీ శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది ప్రజల జీవితాల్లో మరిన్ని ఉషస్సులు నింపాలని శుభప్రదమైన ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా పడి, రాష్ట్రం పాడి పంటలతో పసిడి కాంతులతో వెలుగొందాలి. సిఎం కేసిఆర్



నేతృత్వంలో తెలంగాణ సస్యశ్యామలమై సంక్షేమ అభివృద్ధిలో అగ్రగామిగా కొనసాగాలి. ఇప్పటికే బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రం పయనిస్తుంది. దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు

## ఘనంగా కంఠ మహేశ్వర స్వామికి బోనాలు



<u>గుండాల ప్రభాతవార్త :</u>
మండలంలోని సుద్దాల గ్రామంలోని శ్రీ కంఠ మహేశ్వర స్వామికీ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గూడ ఉపేంద్ర రవీందర్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు యామగాని వెంకటేష్, జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర కార్యదర్శి గూడమధుసూదన్ గౌడ్, ఉపాధ్యక్షులు గూడ రవి, గడ్డమిది కిషన్, బత్తిని ఐలయ్య, గూడ యాదయ్య, దంతురి మల్లయ్య, సోమన్న తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో పంచాంగ శ్రవణం

<u>నకిరేకల్, మార్చి 22, ప్రభాతవార్త :</u>
శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేషం స్వగృహంలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో వేద పండితుల వినిపించి వృషభం రాశికి చెందిన మాజీ ఎమ్మెల్యే అంతా జయమే కలుగుతుందని ఈ నియోజకవర్గ ప్రజలు పరిపాలనలో మార్పు కోరుకుంటున్నారని పండితులు తెలిపారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరికి తెలుగు సంవత్సరాది ఉగాది శ్రీ శోభకృత్‌నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది ప్రజల జీవితాల్లో మరిన్ని





ఉషస్సులు నింపాలని శుభప్రదమైన ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా పడి, రాష్ట్రం పాడి పంటలతో పసిడి కాంతులతో వెలుగొందాలి. సిఎం కేసిఆర్ నేతృత్వంలో తెలంగాణ సస్యశ్యామలమై సంక్షేమ అభివృద్ధిలో అగ్రగామిగా కొనసాగాలి. ఇప్పటికే బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రం పయనిస్తుంది. దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పర్వదిన వేడుకలు

<u>దేవరకొండ, 22మార్చి,ప్రభాతవార్త:</u>



శోభకృత్‌నామ నూతన తెలుగు సంవత్స ఉగాది పండుగ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని శ్రీ కోందండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీసీతారామచంద్ర లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి వార్లకు బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు పంచాంగ శ్రవణం ఆలయ పూజారి ఉప్పల శ్రీనివాస శర్మచే దేవాలయ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు బొడిగ రవీందర్‌గౌడ్, వనం జగదీశ్వర్, గాజుల రాజేష్,గాజుల శ్రీను, మల్లయ్య, వెంకటరమణ, సిహెచ్. వెంకటాచార్యులు , మహేష్, ప్రజలు పాల్గొన్నారు.

## సాంప్రదాయసిద్ధంగా ఉగాది

<u>నేరేడుచర్లటౌన్ మార్చి 22 ప్రభాతవార్త</u>
తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను నేరేడుచర్లలో అత్యంత సాంప్రదాయసిద్ధంగా జరుపుకున్నారు. తెలుగు సంవత్సరం సందర్భంగా గృహస్థులు గృహాలను మామిడితోరణాలతో, పూలమాలలతో అలంకరించారు. వేపపూవు, మామిడి, చింతపండు, బెల్లం తదితర షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారు చేసి ప్రతే ్యక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడిని సేవించారు. వివిధ వ్యాపార సంస్థలు నూతన ఖాతా పుస్తకాలను పెట్టుకున్నారు. నేరేడుచర్లలోని



అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో వేదపండితులు నెమ్మాని వెంకటం ్మణ, ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో పంచాంగశ్రవణం నిర్వహించారు. రాశుల ప్రకారం ఆయా వ్యక్తుల ఆదాయ వ్యయాలు, అవమానాలు, రాజపూజ్యం, వేసవి తీవ్రత, వర్షపాతం, పంటల దిగుబడి, ఆయా వస్తువుల ధరల పెరుగుదల, తగు ్గదల తదిత రాల గురించి పంచాంగ శ్రవణంలో వివరించారు. నేరేడుచర్ల వాసవి,వనితాక్లబ్ ఆధ్వర్యంలో గోపూజచేసి ప్రసాదా లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, సోమప్ప ఆలయ క మిటి చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, కోశాధికారి పొలిశెట్టి అశోక్, వనితాక్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలతా కోటేశ్వరరావు, కార్య దర్శి పొలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్య, పులిజాల వెంకటరమణారావు, ఆకారపు వెంకటేశ్వర్లు, పొనుగోటి జంగయ్య, భువనగిరి అంజయ్య, రాచకొండ అంజయ్య, కందిబండ శ్రీనివాసరావు, గరిణె ప్రసాద్, మాశెట్టి సైద య్య, తడకమళ్ల పరమేశం, చిత్తలూరి సత్యనారాయణ, వెంపటి వెంకన ్న, కందిబండ హరి, గజవెల్లివెంకటేశ్వర్లు, చింతా అనిల్, సైదిరెడ్డి, ఉప్పల పుల్లయ్య, గోపాలకృష్ణ, ఊట్కూరి నటరాజ్, కందిబండ నాగేశ్వరరావు తదితరు లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలి



<u>వలిగొండ ప్రభాతవార్త:</u>
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాగా బుధవారం అఖిలపక్షాల ఆధ్వర్యంలో రోడ్డు బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రోడ్డుకు మధ్యలో డివైడింగ్ లైన్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్ వేయాలని, మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, పెరిగిన రద్దీ దృష్ట్యా తక్షణమే రెండు లైన్ల రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యని పరిష్కరించాలని, లేనియెడల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్య, లింగస్వామ, శంకర్, అజయ్, పరమేష్, స్వామి, మదరాజు, పాక వెంకటేష్, నరగొని రాజు, ఫయాజ్ బాబా, గణేష్, బాలు, మురళి, శశాంక్, వినయ్, ఉదయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండలంలో ఘనంగా ఉగాది పండుగ సంబురాలు

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>
తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో బుధవారం ఉగాది పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, జెడ్పివైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, కానుగంటి శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, వెన్నుకుచ్చి రామ్మోహన్ శర్మ, సోక్కుల మోహన్‌రెడ్డి, ఇమ్మడి మల్లప్ప, నాగారం మహేందర్, నాంసాని సత్యనారాయణ, జక్కుల శ్రీవాణి వెంకటేష్, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, కాంగ్రెస్



మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి సిల్వర్ దుర్గయ్య, సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జాంగిర్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.